بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ    نَحْمَدُهُ وَنُصَلِّي عَلٰى رَسُوْلِهِ الْكَرِيْمِ    وَعَلٰى عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

وَلَقَدْ نَصَرَكُمُ اللهُ بِبَدْرٍ وَّاَنْتُمْ اَذِلَّةٌ

సంపుటి 1

సంచిక 9

వార పత్రిక

# బదర్

ఖాదియాన్

The Weekly BADAR Qadian TELUGU

వార్షిక చందా 300/-రూ॥

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

www.akhbarbadarqadian.in

27 రజబ్ 1437 హి.ఖ, 05 హి[జత్ 1395 హి.శ, 05 మే 2016


## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ ముమినీన్ అయ్యదహు తాలా బినస్రిహిల్ అజీజ్ అల్లాహ్ తాలా దయతో క్షేమంగానే యున్నారు. అల్‌హందులిల్లాహ్.

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ ఆయురారోగ్యము, ఉన్నత ఆశయాల సాధన, ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు కొనసాగించ గలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచు సహాయ, సహకారాము అందించుగాక! *(ఆమీన్)*

**తాత్వికుల నావపై ప్రయాణించు ఏ వ్యక్తి కూడ అనుమానపు తుఫాన్‌ల నుండి విముక్తి పొందలేడు, అతడు తప్పకుండ మునిగిపోగలడు. అంతేగాకా అతనికి ఏనాటికి కూడ స్వచ్ఛమైన దైవారాధనపు శీతల పాణియాలు లభించవు. ఏప్పటి వరకు మానవుడు సజీవ దైవపు సజీవ శక్తులను తిలకించడో అప్పటి వరకు షైతాన్ అతని హృదయం నుండి పారిపోదు. స్వచ్ఛమైన దైవారాధన అతని హృధయంలో ప్రవేశించదు, మరియు పూర్తి నమ్మకంతో దైవాన్ని స్వీకరించడు. కావున ఈ స్వచ్ఛమైన, పావనమైన దైవారాధన కేవలం హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారనే మనకు లభిస్తుంది.**

## ఉపదేశములు : హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం

కేవలం ఏకేశ్వరారధానను అచరించుచు, దేవుడు ఒక్కడే, అతనికి సాటి మరేవ్వరు లేరని విశ్వసిం చి, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసించకున్నను, మత భ్రష్టులైనను విముక్తిని పొందెదరని, విశ్వసించకున్నను, మతభ్రష్టులైనను అందులో ఎలాంటి ప్రభావం చూపదనే ఇలాంటి తప్పుడు ఆలోచనలను కల్గియున్న వారందరు అబ్దుల్ హకీం ఖాన్ ధర్మమునకు చెందినవారే, ఇలాంటి వారికి వాస్తవముగా దైవారాధన యొక్క వాస్తవికతయే తెలియదు. చూడ డానికి షైతాన్ కూడ అల్లాహ్ ఒక్కడే అని, అతనికి సాటి మరెవ్వరు లేరని నమ్ముతుంది. కేవలం దేవుడు ఒక్కడే అని విశ్వసించినంతనే విముక్తి లభించదని, విముక్తి రెండు విషయాలపై ఆధారపడి యున్నదని మేము పదే పదే ఉపదేశిస్తునే ఉన్నాము, అవి

(1) పూర్తి విశ్వాసంతో దేవుని ఉనికిపై, ఏకేశ్వరారధానపై విశ్వాసంను కల్గియుండుట.

(2) దేవుని పట్ల ఎంతటి అభిమానం వారి హృదయాలలో స్థిరపడవలె ననగా పరమార్ధంగానైన, పరిపూర్ణతలోనైన దైవనుసరణయే వారి మనశ్శాంతికి ఆధారమైనట్లు, ఆ అనుసరణ లేనిచో వారి జీవన మనుగడయే శూన్యమైనట్లుగా ఫలితం ఉండవలెను. ఆ అభిమానం ఇతరుల అభిమానాన్ని అణగ ద్రొక్కి పూర్తిగా నామరూపాలు లేకుండ చేయవలెను. అప్పుడే దీనిని స్వచ్ఛమైన దైవారాధన అందురు. ఈ దైవారాధన హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త (స.అ.స)ను అనుసరించకుండ పొందలేము. ఎందుకు పొందలేము? ఇందుకు సమాధానం ఏమనగా, దేవుని ఉనికి రహస్యమైనది, అనంతమైనది, చాలా గోప్యమైనది, ఆ ఉనికిని మానవుని వివేకం తన శక్తి సామర్ధ్యాలతో కనుగొనలేదు. ఏ వివేకవంతమైన ఆధారం కూడ అతని ఉ నికిని గూర్చిన ఖచ్చితమైన నిదర్శం కాలజాలదు. ఎందుకనగా మేదస్సు యొక్క పరిధి కేవలం ఈ ప్రపంచము వరకే యుండును, అది కేవలం ఈ లోకంలోని పరిశ్రమలను చూసి పారిశ్రామికుడి అవసరమును మాత్రమే అంచనా వేయును, కాని కేవలం అవసరమును అంచనా వేయడం ఒక విషయమైతే, దృష్టి విశ్వాసం అనగా దేవుని అవసరమును గుర్తించి, దేవుడు ఉన్నాడు అని విశ్వసించడం మరొక విషయం. ఎందుకనగా ఊహావిధానం లోపపూరితమైనది, అసంపూర్ణమైనది, అనుమానంతో కూడుకున్నది. ఇందుమూలంగానే కేవలం అంచనాలకే పరిమితమైన తాత్వికులు దేవుడిని కనుగొనలేక పోవుచున్నారు. కేవలం అంచనాల ఆధారంగా దేవుడిని కనుగొనుటకు ప్రయత్నించే వారందరు చివరికి నాస్తికులుగా మిగిలిపోతున్నారు. భూమ్యాకాశ్యపు వ్యవస్థను పరిశీలించడం వలన వారికి ఏ ప్రయోజనం చేకూరదు. పైగా దైవప్రేమికులపై హాస్యాలు, అవహేళనలు సంధించెదరు, మరియు ప్రపంచములో వేల సంఖ్యలో మనకు ప్రయోజనం చేకూర్చని వస్తువులు గలవని, వాటిని మేము పరిశీలించినప్పుడు దేవుని ఆధారంను నిరూపించని ఎన్నో కల్పనలు గలవని, అవన్నియు కేవలం వ్యర్ధమైనవని, నిష్ప్రయోజనమైనవని వాగ్వివాదము చేయుదురు. విఛారము! విజ్ఞానం లేనందున ఉనికి లేదనడం సమంజసం కాదని ఆ మూర్ఖులకు తెలియదు. తమకు తామే అందరికన్న ఉత్తమమైన మేధావులమని, తాత్వికులమని భావించేవారు, మరియు దేవుని ఉనికిని పూర్తిగా తిరస్కరించేవారు ఈ కాలంలో కొన్ని లక్షల సంఖ్యలో మనకు కనిపించెదరు. ఒకవేళ నిర్దిష్ఠమైన ఒక్క ఆధారం లభించిన వారు దేవుడిని తిరస్కరించే వారు కాదని బహిర్గత మవుతుంది. ఒకవేళ దేవుని గూర్చిన ఏదేని వివేకమైన, విశ్వాస భరితమైన ఆధారం వారికి వారి తప్పిదాలను చూపినచో వారు కరుడుగట్టిన నిసిగ్గుతో, హాస్యభరితంగా, అవహేళన చేయుచు దేవుని ఉనికిని తిరస్కరించేవారు కాదు. అందుకే తాత్వికుల నావపై ప్రయాణించు ఏ వ్యక్తి కూడ అనుమానపు తుఫాన్‌ల నుండి విముక్తి పొందలేడు, అతడు తప్పకుండ మునిగిపోగలడు. అంతేగాకా అతనికి ఏనాటికి కూడ స్వచ్ఛమైన దైవారాధనపు శీతల పాణియాలు లభించవు. కావున రసూలుల్లా సల్లల్లాహు అలైహి వసల్లం గారి మధ్యవర్తిత్వం లేకుండ దైవారాధన లభిస్తుందని, మరియు దాని ద్వారా విముక్తి పొందవచ్చును అనే ఆలోచనలు ఎంతటి వ్యర్ధమైనవో, ఎంతటి దుర్వాసన గలవో ఇప్పుడు క్షుణ్ణంగా ఆలోచించండి. ఓ మూర్ఖులారా! దేవునిపై పూర్తి విశ్వాసం కలుగకుండానే అతని దైవత్వంపై ఏవిధముగా పూర్తి నమ్మకం కల్గుతుంది. అందుకే దైవత్వంపై పూర్తి నమ్మకం కేవలం అతని ప్రవక్తల ద్వారనే లభిస్తుందని నిశ్చయముగా గ్రహించుము. ఆ విధానమును అనుసరిస్తూనే మన అవతారపురుషుడు సల్లల్లాహు అలైహి వసల్లం అరబ్‌కు చెందిన నాస్తికులకు, అధర్మికులకు వేల సంఖ్యలలో దైవనిదర్శనాలను చూపి వారితో దేవుని ఉనికిని స్వీకరింపజేసిరి. మరియు నేడు కూడ ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను సత్యతతో, మనస్పూర్తిగా అనుసరించేవారు ఆ నిదర్శనాలను నాస్తికులకు, అధర్మికులకు చూపుచున్నారు. సత్యం ఏమిటనగా ఏప్పటి వరకు మానవుడు సజీవ దైవపు సజీవ శక్తులను తిలకించడో అప్పటి వరకు షైతాన్ అతని హృదయం నుండి పారిపోదు. స్వచ్ఛమైన దైవారాధన అతని హృధయంలో ప్రవేశించదు, మరియు పూర్తి నమ్మకంతో దైవాన్ని స్వీకరించడు. కావున ఈ స్వచ్ఛమైన, పావనమైన దైవారాధన కేవలం హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారనే మనకు లభిస్తుంది. మరల ప్రవక్తల ద్వారా బహిర్గతమయ్యే శక్తి వంతమైన నిదర్శనాల ద్వారా ప్రవక్తలు ఏవిధముగా దేవుని ఉ నికిని, అతని ఏకేశ్వరత్వంను నిరూపించెదరో అదే విధముగా దేవుని ప్రేమపూర్వకమైన, క్రోదభరితమైన గుణాలను సంపూర్ణ, పరిపూర్ణ రీతిలో నిరూపించి అతని ప్రేమ, గౌరవంను హృదయాలలో స్థిరపర్చెదరు. అప్పుడు శక్తి వంతమైన, ఆధిక్యవంతమైన మూలాధారముతో కూడిన భవిష్యవాణిల రూపంలో గల ఆ నిదర్శనాల వలన దేవుని ఉనికిపై, అతని ఏకేశ్వరత్వంపై, అతని ప్రేమా, క్రోద గుణాలపై మానవునికి పటిష్ఠమైన నమ్మకం కల్గుతుంది. దాని ఫలితముగా మానవుడు దేవుడిని తన అస్థిత్వంలో, గుణగణాలన్నింటిలో ఒక్కడిగా, సాటి లేనివాడిగా గుర్తించగలడు. అతని గుణాలను, అతని ఆధ్యాత్మిక అందచందాలను వీక్షించి అతని ప్రేమలో లీనమైపోవును. మరల అతని ఘనతను, శౌర్యమును, స్వాతంత్రమును చూసి భయము నొందును. ఈ విధముగా మానవుడు ప్రతిరోజు క్రమక్రమంగా దేవునివైపు ఆకర్షితుడవుతాడు. చివరికి అతని భూలోక భాందవ్యాలన్నియి తెగిపోయి కేవలం ఆత్మ ఒక్కటే మిగులును. అప్పుడు అతని శరీరమంతయు దైవప్రేమతో నిండిపోవును. అట్టి స్థితిలో దేవుని స్వరూపం వీక్షించినందున అతనికి మరణం సంభవించును. ఆ మరణం తరువాత మరల ఒక నూతన జీవితంను ప్రసాధించబడుతాడు. అప్పుడు ఆ లీన స్థితిలో అతనికి ఏకేశ్వరత్వం లభించినదని చెప్పుకోవచ్చును. కావున మేము పైన పేర్కొనిన విధముగా విముక్తికి మూలాధారమైన పరిపూర్ణ ఏకేశ్వరత్వం పరిపూర్ణ ప్రవక్తలను అనుసరించకుండ పొందలేము.

(హఖీఖతుల్ వహీ, రుహాని ఖజాయిన్, సంపుటి 22, పుట 119-122)


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

**సంపాదకీయం :-**

కాని విచిత్ర విషయమేమనగా నేడు కేవలము అహ్మదియ్య జమాఅత్ వ్యతిరేకతలో అంధులై కోపము, ఈర్ష్య, అసూయ భావములకు లోనై సులభంగా ఖ్యాతిని పొందుటకు, సామాన్య ముస్లిములను రెచ్చగొట్టుటకు అహ్మదియేతర ఉలమాలందరు పవిత్ర ఖుర్ఆన్ వాస్తవములను ప్రక్కకు పెట్టి ఎంతో అబద్ధము, అసత్యము పలుకుచు "ఖాతమున్నబియ్యీన్" అనగా అన్ని రకాల ప్రవక్తృత్వము శాశ్వతముగా అంతమైనదని, ఇదే ముహమ్మదీయ సమాజ ఏకగ్రీవ విశ్వాసమని అంటున్నారు. వాస్తవానికి ఒక్క వ్యక్తి కూడ విభేదించనప్పుడే ఏకగ్రీవ విశ్వాసమనబడును. ఈ విశ్వాసములో ఒక్కరిద్దరే కాదు గొప్ప పండితులు తమ విభేదమును తెలిపిరి. వారి అభిప్రాయములను నేను తరువాత ప్రస్తావింతును. ప్రస్తుతము ఖత్మె నబువ్వత్ గురించి నేను కొన్ని విషయములను తెలిపెదను.

శ్రో॥ మన సాధారణ ముస్లిం సోదరులు వారి ఉలమాలు ఖత్మె నబువ్వత్ గురించి తమ విశ్వాస సాక్ష్యముగా కేవలము ఒక్క సూక్తిని وَلٰكِنۡ رَّسُوۡلَ اللّٰهِ وَخَاتَمَ النَّبِيّٖنَ మాత్రమే ప్రవేశపెట్టెదరు. ఈ సూక్తియే విచారార్హణ గలది. పవిత్ర ఖుర్ఆన్ పద్ధతి يُفَسِّرُ بَعۡضُهٗ بَعۡضًا ఏమనగా అదొక అంశమును తెలిపినప్పుడు వివిధ చోట్ల దానిని విశదీకరించును, స్పష్టము చేయును. కాని ఈ ముఖ్యమైన అంశములో పవిత్ర ఖుర్ఆన్ وَلٰكِنۡ رَّسُوۡلَ اللّٰهِ وَخَاتَمَ النَّبِيّٖنَ అని మౌనము పాటించెను. మన ముస్లిం సోదరులు దీనితో వెలికితీయదలచిన అంశమును దీనిని బలపరచుటలో ప్రస్తావించక పోవడమే కాక దీనికి వ్యతిరేకంగా అనేక చోట్ల ప్రస్తావించడం, ఆంహత్ర్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తృత్వ లబ్ధిని ఇతర ప్రవక్త కంటే గొప్ప రీతిలో విస్తృతంగా ప్రవేశ పెట్టుట మన ముస్లిం సోదరులు ఖాతమున్న బియ్యీన్ సూక్తితో తీయదలచిన అర్థము, భావము కాదనుటకు గట్టి నిదర్శనము.

అరబ్బీ నిఘంటువు ప్రకారము 'ఖతమ్' నకు మూడు అర్థములు తెలుపబడెను. ఇమామ్ ఇస్ఫహాని రాఘిబ్ రహ్మతుల్లాహ్ అలైహి తమ పుస్తకము "ముఫ్రదాతె రాఘిబ్" లో 'ఖతమ్' అను పదమును ప్రస్తావించిరి.

(1) 'ఖతమ్'నకు మొదటి అసలు అర్థము "తాసీరుష్షైయి" ఇతర వస్తువులపై తమ ప్రభావము వేయుట. ఉదా॥ ముద్ర తన చిత్రము, ప్రభావమును ఇతర వస్తువులపై వేయును.

(2) 'ఖతమ్' నకు రెండవ అర్థము నిలుపుదల, నివారించుట కూడ. కాని ఇది అసలు అర్థము కాక భావార్థము. ఉదా॥ خَتَمَ اللّٰهُ عَلٰى قُلُوۡبِهِمۡ وَعَلٰى سَمۡعِهِمۡ అల్లాహ్ వారి హృదయములపై ముద్ర వేసెను. అనగా సత్యమును స్వీకరించకుండా వారి హృదయము పై ముద్ర వేసెను. కాని ప్రతి విషయము కొరకు వారి హృదయములు మూసుకపోలేదు.

(3) 'ఖతమ్' నకు మూడవ అర్థము చివరి వరకు చేరుట కూడ. కాని ఇది కూడ అసలు అర్థము కాక భావార్థమే. ఉదా॥ ఇట్లందురు. నేను పవిత్ర ఖుర్ఆన్ ను ముగించినాను. దీని అర్థము ఖుర్ఆన్ను మూసి వేయుట లేదా ఆటంకము సృష్టించుట కాదు. తిలావత్ చేయుచు దాని చివరి వరకు చేరినామని దీని అర్థము.

'ఖతమ్'నకు నిజమైన నిఘంటువు అర్థము ఇతర వస్తువులో తమ చిత్రములను పుట్టించుట అని దీనితో స్పష్టమగుచున్నది. ఇదే అసలైన అర్థము. ఇతరత్రా అన్ని భావార్థములే. భాషా పండితుల ఆమోదిత సూత్రాను సారము ఒక పదమునకు అసలు అర్థము చేయుటలో ఆటంకముగా ఏర్పడే సూచన దాని వెనుక ముందు వుండనంత వరకు భావార్థము తీసుకోరాదు. ఉదా॥ పులి అను పదమునకు తన అసలు అర్థము ప్రకారము అడవిలో యుండే క్రూర జంతువును తలపించును. కాని మనము ఒక మానవున్ని ఇతడు పులి అన్ని అన్నచో ఇక్కడ మానవుడు అను సూచన పులి అనగా క్రూర జంతువు కాక ధైర్యవంతుడైన మానవుడని తెలుపును. ఇదే విధముగా ఖాతమున్నబియ్యీన్‌లో ఖాతమ్ అను పద నిజమైన అర్థము ఇతరులలో తమ ప్రభావములను వేయు ప్రవక్తల ముద్ర. ఇది వరమును ప్రసాదించుటను సూచించును. వరమును అంతము చేయుట కాదు. ఖాతమున్నబియ్యీన్ సూక్తిలో దాని అసలు అర్థము తీసుకొనుటలో ఆటంకము ఏర్పడు ఎటువంటి సూచన లేనందున ఆమోదిత సూత్రముల మేరకు ఇక్కడ భావార్థము తీసుకొనుట సమంజసము కాదు. భావార్థము తీసుకోదలచినచో ఆ అర్థములను పరిమిత, నిర్ణయించి మాత్రమే తీసుకోవచ్చును. ఖాతమున్నబియ్యీన్ అసలైన అర్థమును దృష్టిలో యుంచుకొని అహ్మదియ్యా జమాఅత్ స్థాపకులు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

"వైభవోపేతుడైన అల్లాహ్ తాలా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతమ్ గల వారిగా చేసెను. అనగా విశిష్టతలు ప్రసాదించే ముద్ర అందించెను. ఇది మరో ప్రవక్తకు నొసంగబడలేదు. అందుకే వారి పేరు ఖాతమున్నబియ్యీన్ అయినది. వారి ఆధ్యాత్మిక దృష్టి ప్రవక్తను సిద్ధము చేయును. ఈ పవిత్ర శక్తి మరెవ్వరికి లభించలేదు.

*(హఖీఖతుల్ వహీ : పుట 97)*

గౌ॥ శ్రో॥ ఈ అభిప్రాయమును బలపరచుటకు మనము మొదటగా పవిత్ర ఖుర్ఆన్ నుండే వివరణ తీసుకొందాము. పవిత్ర ఖుర్ఆన్‌లోని మొదటి అధ్యాయములోనే అల్లాహ్ తాలా ముస్లిములకు ఈ దుఆ నేర్పించెను.

اِهۡدِنَا الصِّرَاطَ الۡمُسۡتَقِيۡمَ ۙ
صِرَاطَ الَّذِيۡنَ اَنۡعَمۡتَ عَلَيۡهِمۡ ۙ

అనువాదము: మమ్ము సత్పథమున నడిపించుము. నీ అనుగ్రహమునకు పాత్రులైన వారి, ప్రకోపమునకు గురి కాని వారి, దుర్మార్గులు కాని వారి మార్గము నందు మమ్ము నడిపించుము.

ప్రతి ఆచరణాత్మక ముస్లిం రోజుకు కనీసం 32 సార్లు ఐదు నమాజులలో ఈ దుఆను చదువును. ముహమ్మదీయ సమాజము కంటే ముందు ప్రజలకు లభించిన వరములన్నియు మీకు కూడ లభించునని ఇందులో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులకు ఒక గొప్ప శుభవార్త గలదు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖాతమున్నబియ్యీన్ అయినందున ఆ వరములన్నియు అంతమైనవను ఆలోచన మీ మనసులలో రాకూడదు. ఈ దుఆలో కేవలము మార్గదర్శనమును కోరుట మాత్రమే ఉద్దేశము కాదను విషయము ఇక్కడ గుర్తుంచుకోవలసిన అవసరమున్నది. ఇంతే ఉద్దేశితమైయున్నచో اِهۡدِنَا الصِّرَاطَ الۡمُسۡتَقِيۡمَ ۙ అంటే సరిపోయేది. దీనికి తోడు صِرَاطَ الَّذِيۡنَ اَنۡعَمۡتَ عَلَيۡهِمۡ ۙ పదములను పెంచవలసిన అసవరము లేకుండెను. ఈ పదములను పెంచడంతో ఖత్మె నబువ్వత్ తప్పుడు అభిప్రాయమును ఖండించుచు గతములో ప్రజలు పొందిన వరుములను పొందుటకు ఈ దుఆ నేర్పించబడెనని స్పష్టమగుచున్నది. గత పక్షములు పొందిన బహుమానములను అల్లాహ్ తాలా మరో చోట ఇట్లు వివరించెను.

(అల్ మాయిదహ్: 21) అనగా మూసా అలైహిస్సలాం తన జాతితో ఇట్లనిరి. 'ఓ నా జాతి ప్రజలారా! అల్లాహ్ మీకు చేసిన ఉపకారమును గుర్తు చేసుకొనుము. మీలోనే అతడు సందేశహరులను నియమించెను. మిమ్ములను రాజులుగా చేసెను." ఇప్పుడు ఫాతిహా అధ్యాయపు దుఆను ఈ పవిత్ర సూక్తిని సంయుక్తముగా చూచినచో ముస్లిములకు కూడ ప్రవక్తృత్వము, రాజరికము రెండు రకముల బహుమానములు లభించునని స్పష్టమగును. ఎందుకనగా అది ఉత్తమ సమాజము, సర్వోత్తమ ప్రవక్తను విశ్వసించేవారు. మరో చోట అల్లాహ్ తఆలా ఇట్లనెను.

(అన్నిసా: 70) "అల్లాహ్‌కు ఈ ప్రవక్తకు ఎవరు విధేయులో వారు అల్లాహ్ వరమును పొందిన వారితో నుందురు. అనగా ప్రవక్తలు, సత్యమూర్తులు, ఆత్మార్పణము చేసికొన్నవారు, ధర్మమూర్తులు, వీరు పరమ స్నేహితులు."

ఈ పవిత్ర సూక్తితో ఫాతిహా అధ్యాయములో ప్రస్తావించబడిన బహుమానము గురించి మరింత వివరణ తెలియును. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుకరణతో ఒక నిజమైన ముస్లిం సత్యవంతుని స్థాయి నుండి ప్రగతి చెంది ప్రవక్తృత్వ స్థాయి వరకు చేరవచ్చును. జమాఅతేతర ఉలమాలు ఈ సూక్తి అనువాదము చేసినట్లు అల్లాహ్ తఆలా, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం విధేయులు కేవలం బాహ్య రూపంలో ప్రవక్తల వెంట యుందురని కాని ప్రవక్త కారని అర్థము చేసినచో ఇదే వివరణ ఇతర మూడు స్థాయిలకు కూడ వర్తించును. అనగా వారు సత్యమూర్తుల వెంట యుందురు కాని సత్యమూర్తులు కాలేరు. అమరుల వెంట యుందురు కాని అమరులు కాలేరు. వారు ధర్మమూర్తుల వెంట యుందురు కాని ధర్మమూర్తుల స్థాయిని పొందలేరు. ఈ వివరణ నిరర్థకమే కాక అసమంజసమైనదనుట విధితమే. ఎందుకనగా ఈ అర్థము ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గొప్ప స్థాయికి విరుద్ధమైనది. నవూజుబిల్లాహ్! వారి అనుకరణతో ఒక వ్యక్తి సత్యమూర్తుల, ధర్మమూర్తుల స్థాయికి చేరలేదు. ముహమ్మదీయ సమాజములో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుకరణతో ప్రవకత్తృత్వ ద్వారమును ఈ సూక్తి స్పష్టముగా తెరుచుచున్నది.

( 7 వ పేజి రెండవ కాలంలో చదువగలరు)

# జుమా ప్రసంగము

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ రచనలు, ఉపన్యాసములలో ఉదాహరణలతో కొన్ని విషయములను తెలిపేవారు. అవి మనకు వారి అనుచరుల ద్వారా తెలియును. ఈ కోణములో హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు ఉపకారము మనపై అందరి కంటే ఎక్కువగా యున్నది. వారు తమ ఖుత్బాలు, ప్రసంగములలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విషయములను స్వయముగా చూచి లేదా విని లేదా సమీప అనుచరులతో విని ప్రస్తావించిరి. నేను గత కొద్ది కాలం నుండి ఈ విషయాలను, ఉల్లేఖనములను జుమా ప్రసంగాలలో తెలుపుతు వస్తున్నాను, అందుకు అనేకులు ఉదాహరణలతో విషయమును సులభముగా అర్థము చేసుకోనుచున్నామని చాలా లేఖలు వ్రాసిరి. మొత్తమునకు ఆ కథనాల ఆధారంగానే నేటి జుమా ప్రసంగము కూడ కొనసాగును.

షైతాని శక్తులు పనిచేయుచున్న దేశాలను మినహాయించి చూసినచో పరస్పరము హక్కులు చెల్లించనందుకే సామాన్యంగా నేడు ముస్లిం దేశములలో ధర్నాలు, తిరుగుబాట్లు సంభవించుచున్నవి. సాధరణంగా ప్రజల మధ్య, ప్రభుత్వాల మధ్య వ్యాకులత కొనసాగుతుంది,

సహజంగా మనము మన బద్ధకానికి అనారోగ్యము అనే కారణం చూపుతు ఉంటాము, అలా చూపకూడదు.అందువలనేబద్ధకస్థులుతమ భాధ్యతలను నిర్వహించుటలో నిర్లక్ష్యం వహిస్తుంటారు, వారికి శారీరకమైన మలేరియా కాకుండ హృదయ పరమైన మలేరియా సోకినది.

కొందరు భర్తలు మెహర్ హక్కును చెల్లించడం వీడి మహిళలు సంపాదించుచున్న సంపాధనపై కూడ ఆంక్షలు విధించుచు నా అనుమతి లేనిదే ఖర్చు చేయకూడదని షరతులు విధింతురు. లేదా ఆదాయము మొత్తము మా వద్దకు రావలెను, లేదా ఇంత భాగము మా వద్దకు రావలెను లేదా మా ఖాతాలో వేయవలెనని అందురు. ఇది పూర్తిగా అసమంజసము.

నమాజ్ తరువాత నేనొక పరోక్ష అంత్యక్రియ ప్రార్థన కూడ చదివింతును. ఇది సయ్యద్ అసదుల్ ఇస్లాం షాహ్ గ్లాస్కో గారిది. వీరు సయ్యద్ నయీమ్ షాహ్ గారి కుమారులు.

**సయ్యద్నా అమీరుల్ మొమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 01 ఏప్రిల్ 2016 ( 01 షహాదత్ 1395 హి.షు) తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్, లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ ـ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ـ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ـ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ـ

إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ ـ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ـ

صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ـ

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక పంక్తిని గత ఖుత్బాలో నేను చదివితిని, అందులో వారు ఇలా తెల్పిరి. నా కాలములో జన్మించినందుకు మీరు ఆనంద పడుము, ఆనందముతో గంతులు వేయుము. ఎందుకనగా ఈ కాలములో అల్లాహ్ తఆలా మిమ్ములను పుట్టించి మసీహ్ మౌవూద్ కాలమును దర్శించే అనుగ్రహమును మీకు కలిగించెను. దాని కొరకు నిరీక్షించుచు అనేక జాతులు గడిచిపోయినవి. ఆ భావము ఇటులనే యుండెను. నేను దానినిప్పుడు నా పదములలో తెలిపినాను. అహ్మదీయులైన మనము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్ చేసి, అల్లాహ్ తఆలా ఆదేశములను పాటించువారిలో చేరినందుకు మనము నిశ్చయముగా అదృష్టవంతులము. మసీహ్ మౌవూద్ కాలము పొంది కూడ నమ్మే అనుగ్రహము పొందని దురదృష్టవంతులలో చేరలేదు. ఎందుకనగా కొందరు దురదృష్టవంతులు వ్యతిరేకతలో కూడ ముందు వరసలో యున్నారు. అల్లాహ్ తఆలా ప్రవక్త మార్గదర్శనమును పొందక మార్గభ్రష్టులై చెల్లాచెదురైనారు. సన్మార్గము వైపు మనకు మార్గదర్శనము చేసినందున అల్లాహ్ ఆతలాకు మనమెంత కృతజ్ఞత తెలిపినా తక్కువే. నిజమైన ఇస్లామీయ బోధన ప్రకారము జీవితములోని వివిధ సందర్భములలో తలెత్తే ప్రశ్నలు, సమస్యల పరిష్కారాన్ని తాను పంపిన ప్రవక్త ద్వారా మనకు తెలిపెను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ రచనలు, ఉపన్యాసములలో ఉదాహరణలతో కొన్ని విషయములను తెలిపేవారు. అవి మనకు వారి అనుచరుల ద్వారా తెలియును. ఈ కోణములో హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు ఉపకారము మనపై అందరి కంటే ఎక్కువగా యున్నది. వారు తమ ఖుత్బాలు, ప్రసంగములలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విషయములను స్వయముగా చూచి లేదా విని లేదా సమీప అనుచరులతో విని ప్రస్తావించిరి. నేను గత కొద్ది కాలం నుండి ఈ విషయాలను, ఉల్లేఖనములను జుమా ప్రసంగాలలో తెలుపుతు వస్తున్నాను, అందుకు అనేకులు ఉదాహరణలతో విషయమును సులభముగా అర్థము చేసుకోనుచున్నామని చాలా లేఖలు వ్రాసిరి. మొత్తమునకు ఆ కథనాల ఆధారంగానే నేటి జుమా ప్రసంగము కూడ కొనసాగును.

ధర్నాలు సక్రమమా లేదా అక్రమమా అను అంశమును తెలుపుచు ఒక ఖుత్బాలో హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు ఇట్లు ప్రసంగించిరి. ధర్నాలు ఎందుకు జరుగుచున్నవి, వీటికి ప్రాథమిక కారణమేమటిని గమనించవలెను. వాస్తవానికి హక్కులు చెల్లించబడవు. ప్రాపంచిక వ్యవస్థలో అప్పుడప్పుడు యజమానులు కార్మికుల హక్కులు చెల్లించరు. అదేవిధముగా కార్మికులకు అవకాశం లభించినప్పుడు యజమానుల హక్కులు చెల్లిచడం లేదు. దీని ద్వారా వ్యాకులత వాతవరణం ఏర్పడుతుంది. కొన్ని సందర్భాలలో ప్రభుత్వాలు ప్రజల హక్కులు చెల్లించవు, మరి కొన్ని సందర్భాలలో ప్రజలు ప్రభుత్వాల హక్కులను చెల్లించడం లేదు. ఎప్పుడైతే యజమాన్యం, ప్రభుత్వాలు హక్కులు చెల్లించవో అప్పుడు తప్పకుండ విప్లవం ఉద్భవించును. కాని ప్రజలు, కార్మికులు హక్కులు చెల్లించనప్పుడు వారిపై దౌర్జన్యం జరిగినచో అది షైతాన్ పన్నాగమగును. ఈ ప్రాపంచిక వ్యవహారములలో మానవుడు ఈ పన్నాగాలలోనే బంధించబడినాడు. అందుకే మీరు పరస్పరం అపరిచితులుగా కాకుము, పరస్పరం సోదరులుగా వ్యవహరించుతు తమ తమ హక్కులను చెల్లించుటకు ప్రయత్నించుమని ఇస్లాం బోధించుచున్నది. దీనిని అనుసరించినచో ప్రాపంచిక వ్యవస్థ అయినను అది ఏనాడు చెడిపోదు. ఈ విషయంలో ఇస్లాం బోధన ఇది, నాగరికత సారాంశము ఇది. ఈ బోధన కేవలం ఇస్లామియా ప్రభుత్వాల వరకే చెందినది కాదు. ప్రపంచ ప్రభుత్వాలన్ని కూడ తమ హక్కులను చెల్లించుతు కార్యక్రమములను చేపట్టవలెను, మరియు ఎక్కడైతే తమ హక్కులను సాధించుకొనుటకు ధర్నాలు చేయుటకు బదులు, బందులు నిర్వహించే బదులు, చట్టవ్యతిరేక కార్యక్రమాలు చేసే బదులు, చట్ట బద్ధమైన విధానాలను ఎంచుకోవలెను. మొత్తమునకు ఈ విషయము గురించి హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. నాగరికత గురించి గల ఇస్లామీయ భవనమునకు పునాది న్యాయము, ప్రేమ. అందుకే తమ హక్కులను పొందుటకు న్యాయము, ప్రేమతో కూడిన పద్ధతులనే వినియోగించవలెను. అందుకే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం హయాంలో ఎప్పుడైనా ధర్నా జరిగినచో, అందులో ఎవరైన అహ్మదీ పాల్గొన్నచో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అతన్ని కఠినంగా శిక్షించేవారు. అతని పట్ల అసంతృప్తిని వ్యక్తపరచేవారు.

(ఖుత్బాతే మహమూద్ సంపుటి 17, పుట133)

షైతాని శక్తులు పనిచేయుచున్న దేశాలను మినహాయించి చూసినచో పరస్పరము హక్కులు చెల్లించనందుకే సామాన్యంగా నేడు ముస్లిం దేశములలో

ధర్నాలు, తిరుగుబాట్లు సంభవించుచున్నవి. సాధరణంగా ప్రజల మధ్య, ప్రభుత్వాల మధ్య వ్యాకులత కొనసాగుతుంది, ఒకవేళ ప్రభుత్వాలు న్యాయబద్ధముగా వ్యవహరించినచో షైతాని శక్తులకు, ఇతర శక్తులకు అల్ల కల్లోల స్థితులను కల్పించే అవకాశం దక్కదు. ఎందుకనగా ఎప్పుడైతే ప్రజల హక్కులను చెల్లిచడం జరుగుతుందో అప్పుడు ప్రజలు ఏ మౌల్విివెంట గాని, ఏ తగాదులు సృష్ఠించు వాని వెంటగాని, లేదా అల్లరి చేష్ఠలు చేసే వారి వెంట గాని, లేదా వ్యతిరేక శక్తుల వెంట గాని వెళ్ళరు. అల్లాహ్ తఆలా ముస్లిం దేశాలకు ప్రత్యేకంగా పాకిస్తాన్‌కు, ఆయా ప్రభులకు తమ పౌరుల హక్కులు చెల్లించే అనుగ్రహము ప్రసాదించుగాక! ఇదే విధముగా ప్రతి అహ్మదీయుడు దుఆతో పాటు ఎక్కడైనా బలవంతముగా పాల్గొనవలసి వచ్చినను ఆస్తులకు నష్టము కలిగించే, ప్రభుత్వ ధనమునకు నష్టము చేకూరే కార్యములో పాల్గొనకూడదు.

ఏదేని పనితో ముడిపడి యున్న వ్యక్తి తన పనిలో ఆసక్తి కలిగియున్నచో తమ సర్వ శక్తులతో దానిని చేయుటకు ప్రయత్నించవలెను. ఇదొక ముఖ్యమైన సూత్రము. దీనిని వివరించుచు ఒక చోట హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. ఒక ఉదాహరణ కూడ ఇచ్చిరి. ఒక సైన్యాధికారి, జర్నల్, ఉపాధ్యాయుడు , న్యాయమూర్తి లేదా న్యాయవాది లేదా వ్యాపారస్తుడు లేదా శాసనసభ కార్యదర్శి , ప్రభుత్వ మంత్రి అయినచో నిజాయితితో, మనసు లగ్నము చేసి పని చేసినచో, పూర్తి సమయము వెచ్చించే వ్యక్తి అయినచో సాయంత్రం అలసిపోయి కూర్చొని ఇట్లనును. పగలంతా పనిచేసిన పని, భారము నా నడుము విరగొట్టెను. కాని మనము ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను చూడగా వారు చూపిన ఆదర్శము ఎలా ఉన్నదనగా వారు సల్లల్లాహు అలైహి వసల్లం వివిధ శాఖలలో పని చేసే వారి పనులన్నిటిని వారందరి కంటే ఎక్కువ ఘనంగా చేసేవారిలా కనిపింతురు. వారు న్యాయమూర్తులుగా, ఉపాధ్యాయులుగా వ్యవహరించేవారు, అంతేగాకా వారు ఇతర అధికారిక వ్యవహారాలను కూడ నిర్వహించేవారు, ఎందుకనగా వారు అధికారులకు అధికారులు, న్యాయసలహాలు ఇచ్చెవారు. లేదా న్యాయ సంబంధిత వివరాలు, విశ్లేషణలు ఇచ్చేవారు. అయినను వారు ఇంటి పనులు కూడ చేసేవారు. భార్యలకు కూడ సహకరించేవారు. నేను పనిలో చాలా నిమగ్నమై ఉన్నాను మీ గృహాలలో మీకు సహాయం అందిచలేక పోవుచున్నాను అని ఏనాడు అనలేదు. ఈ విషయంను మిక్కిలి విశ్లేషించుచు హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ (ర.అ) ఇలా తెల్పిరి: వారు (స.అ.స) వారి భార్యల హక్కులను చెల్లించేవారు. ఎంత శ్రద్ధగా హక్కులను చెల్లించేవారనగా అందరి కంటే ఎక్కువ నన్నే దృష్టిలో యుంచుకొని సహకరించుచున్నారని ప్రతి భార్య భావించేది. మరల వారి(స.అ.స)నకు ఒక్క భార్యయే కాదు. తొమ్మిది మంది భార్యలు, తొమ్మిది మంది భార్యలలో ఏ ఒక్కరు కూడ నా వైపు శ్రద్ధ చూపడం లేదని భావించేవారు కాదు. అసర్ నమాజ్ తరువాత భార్యలందరి గృహములను ఒక సారి సందర్శించేవారు. వారి అవసరాలు తెలుసుకునేవారు. కొన్ని సార్లు సంసార విషయములలో వారికి సహకరించేవారు కూడ. ఈ పనులే కాకుండా ఇంకా చాలా పనులు గలవు. ఇవియే గాకుండా హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారు చేపట్టిన అనేక నిర్వహాన బాధ్యతలు ఉండేవి. వారి జీవితంలో ఏ క్షణం కూడ విరామం లేకుండెను. ఏ దేశాన్ని మలేరియా వ్యాధి వ్యాపించిన దేశముగా పేర్కొన్నారో ఆ దేశములోనే వారు నివసించినారు. ఎందుకనగా ఆసియా దేశాలలో, ఆఫ్రిక దేశాలలో నివసించే ప్రజలలో అధికులు బద్ధకం వలన పని చేయలేరు, అందుకుగల కారణం ఆయా దేశాలలో మలేరియా వ్యాధి అని చెప్పుకుందురు. అందువలనే ఆయా దేశాల ప్రజలలో బద్ధకం అధికంగా ఉండును. వ్యాధికూడ అధికంగా సోకును. అందువలనే హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఈ ఉదాహారణను ఇచ్చిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మలేరియా గల దేశంలో జన్మించినప్పటికి వారు (స.అ.స) అన్ని రకాల పనులు చేసేవారు, కుటుంబ పనులలో కూడ సహకారం అందించేవారు. నేడు ఆసియా, ఆఫ్రిక దేశవాసులు తమ బద్ధకంనకు గల కారణం మలేరియా అని చెప్పుకొందురు, పని చేయలేకపోవుటకు గల కారణం ఇది అని తెల్పుచుంటారు. ఈ కారణాలు హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం జన్మించిన సమయంలో ఆ దేశంలో ఆనాడు కూడ ఉండేవి. హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ (ర.అ) మరల ఇలా తెల్పిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి చాయచిత్రమైన హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ను కూడ చూసితిమి. మేము నిద్రించుసమయంలో కూడ వారిని పని చేస్తుండగా చూసితిమి, మేము మేల్కొనుచున్న సమయంలో కూడ వారిని పని చేయుచుండగా మేము చూసేవారము అని హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ (ర) తెల్పిరి. ఇంత శ్రమించి, కష్టము చేసిన తరువాత కూడ వారి పుస్తకములను ప్రూఫ్ చదువుటలో పాల్గొనేవారి పనిని చాలా గౌరవించేవారు. ఎవరైనా ఇషా నమాజ్ తరువాత కూడ వచ్చి హుజూర్ నేను ప్రూఫ్ తీసుకొచ్చినానని అన్నచో వారు(అ) మంచము నుండి లేచి తలుపు వద్దకు వచ్చుచు అనేక సార్లు జజాకల్లాహ్ అని అనేవారు. మీకు చాలా ఇబ్బంది కలిగినది, జజాకల్లాహ్ అని అనేవారు. వాస్తవానికి వారు స్వయముగా శ్రమించిన దానితో పోల్చినచో వీరిది ఏమి అంత శ్రమయుండేది కాదు, ఇంతగా పని చేసే అలవాటును మేము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంలో చూచినందున మాకు ఆశ్చర్యము కలిగేది. అనారోగ్య కారణం వలన వారికి (అ) కొన్ని సందర్భాలలో పచార్లు చేయవలసి వచ్చేది, అయిన కూడ వారు(అ) పచార్లు చేస్తు పనులు చేసేవారు, కాలి నడకకు వెళ్ళుచూ కూడ దారిలో సమస్యలను గూర్చి చర్చించేవారు, ప్రశ్నల కు సమాధానం ఇచ్చేవారు, వాస్తవానికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కూడ మలేరియా ప్రాంతపు దేశంలోనే నివాసం ఉండేవారు.

(ఖుత్బాతే మహమూద్ సంపుటి 17, పుట 249)

హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ (ర) మరల ఇలా తెల్పిరి, సహజంగా మనము మన బద్ధకానికి అనారోగ్యము అనే కారణం చూపుతు ఉంటాము, అలా చూపకూడదు. అందువలనే బద్ధకస్థులుతమ భాధ్యతలను నిర్వహించుటలో నిర్లక్ష్యం వహిస్తుంటారు, వారికి శారీరకమైన మలేరియా కాకుండ హృదయ పరమైన మలేరియా సోకినది. ఒకవేళ మనము మన భాధ్యతలను నిర్వర్తించాలని నిర్ణయించుకున్నచో అన్ని రకాల బద్ధకాలు దూరం అవుతుంటాయి. మలేరియా భాదితులను ప్రస్తుతం ఒకవైపు వదిలినచో, ఇతర దేశాలనుండి ఇచటకు వచ్చిన వారిలో కూడ అనేకులు ఇండ్లలో కూర్చొని ఉంటారు. రోజంతయు ఇంట్లో కూర్చొని టి.విలు చూస్తునే ఉంటారు, లేదా భార్యతో తగువులాడుతు ఉంటారు. లేదా పిల్లలు విరక్తి చెందే విధముగా ప్రవర్తిస్తుంటారు. ఇది అనారోగ్యము కాదు, అనారోగ్యమునకు గురి అయినట్లు కేవలం ఒక భావన. వారిది అనారోగ్యము కాదు, కేవలం బద్ధకం. ఎందుకనగా ఇక్కడ సంపాధనకు సంబంధించిన భయంలేదు. బ్రతుకుదెరువు దొరకుతుంది, అందువలనే పనులు చేయరు. కావున ఈ బద్ధకాన్ని, సోమరితనంను ఇక్కడ నివాసం ఉండువారు కూడ దూరం చేసుకోవలెయును.

ఇస్లాంలో స్త్రీ భవిష్యత్తును భద్రపరిచే పద్ధతులు అనేకంగా గలవు. ప్రధమ విధానం ఏమనగా స్త్రీకి వివాహ సమయంలో కన్యాశుల్కము (మెహర్) నిర్ణయించబడెను. కనుక దానిని చెల్లించవలెను. విడాకులు లేదా విడిపోయి నప్పుడే మెహర్ హక్కు చెల్లించాలని కొందరు భావింతురు. మెహర్ హక్కు ఉద్దేశమేమిటి ?. స్త్రీ దగ్గర ఈ నగదు యుండుటయే అసలు ఉద్దేశము. కొన్ని సందర్భాలలో తనకు ఏదేని అవసరము వచ్చినప్పుడు, లేదా ఏదేని ఖర్చు చేయవలసి వచ్చిన సమయాలలో భర్తను అడుగుటకు కూడ సంకోచించినప్పుడు ఈ నగదును ఆమె ఖర్చు చేయవచ్చును. కొన్ని సందర్భాలలో అవసరము ఏర్పడినప్పుడు భర్త కూడ పూర్తి చేయలేడు. అప్పుడు స్త్రీ దగ్గర ఏమైనా యున్నచో ఆమె తన అవసరమును పూర్తి చేసుకోగలదు. మెహర్ హక్కు ఇవ్వకూడదని నిర్ణయించుకొన్నచో ఈ రెండు పరిస్థితులు అయినను లేదా మరే పరిస్థితి అయినను ఆ అవసరాలు పూర్తి కావు. ఉదా॥ మహిళల అవసరాలు గలవు, భర్తకు తెలియకుండా ఎవరికైన సహాయం చేయాలనుకున్నప్పుడు, లేదా తన బంధువుల అవసరాలను తీర్చాలనుకున్నప్పుడు ఈ పైకం ఉన్నప్పుడే ఆమే నెరవేర్చగలదు. అందుకే ఇలాంటి ఏదేని ఒక నిధి వారి వద్ద ఉన్నప్పుడు వారి అవసరాలను, అనుకోకుండ ఎదురయ్యే ఖర్చులను , తమ ఇష్టానుసారంగా చేయు కొనుగోలుకు ఉపయోగించుకొందురు.

కొందరు భర్తలు మెహర్ హక్కును చెల్లించడం వీడి మహిళలు సంపాదించుచున్న సంపాధనపై కూడ ఆంక్షలు విధించుచు నా అనుమతి లేనిదే ఖర్చు చేయకూడదని షరతులు విధింతురు. లేదా ఆదాయము మొత్తము మా వద్దకు రావలెను, లేదా ఇంత భాగము మా వద్దకు రావలెను లేదా మా ఖాతాలో వేయవలెనని అందురు. ఇది పూర్తిగా అసమంజసము. అదేవిధముగా కొన్ని పేద కుటుంబాలలో, బీద దేశాలలో తల్లిదండ్రులే స్వయంగా వివాహ సమయంలో పెండ్లి కుమారుడి నుండి లేదా వారి కుటుంబ సభ్యుల నుండి మెహర్‌ను వసూలు చేసుకొందురు. వారి కూతురుకు ఏమి ఇవ్వరు. ఆమే తన అత్తవారింట్లో ఖాళి చేతులతో ఉంటుంది. ఇది కూడ పూర్తిగా అక్రమము. ఇలా చేసినచో అమ్మాయిలను అమ్ముకున్నట్లుగా భావించబడును. ఈ విధానాన్ని ఇస్లాం పూర్తిగా ఖండించుచున్నది. ఇలాగే కొందరు స్త్రీలు తమ భర్తల మెహర్ హక్కు క్షమింతురు. కాని ఇందుకు కొన్ని షరతులు గలవు. అనగా మొదట వారికి అప్పగించిన తరువాత అడుగుము. హజ్రత్ ఉమర్ (ర) మరియు కొందరు పేరుగాంచిన ధర్మ పండితుల దృష్ట్యా ముందుగా స్త్రీకి మెహర్ చెల్లించవలెయును, ఆ తరువాత ఒక సంవత్సరము వరకు ఆమే వద్ద ఉన్న తరువాత ఒకవేళ ఆమెకు ఇష్టము ఉన్నచో తన భర్తకు ఆ పైకంను తిరిగి ఇచ్చివేయవచ్చును, లేదా తన సొంత ఖర్చుల కొరకు ఉపయోగించుకోవచ్చును. లేదా మన్నించి వేసి తిరిగి తన భర్తకు ఇచ్చివేయవచ్చును.

హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ (ర) హక్కు మెహర్‌ను క్షమింపజేసుకొనిన ఒక విషయమును తెలియజేయుచు ఇలా తెల్పిరి, హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారి ఒక అనుచరుడు హజ్రత్ హకీం ఫజల్ దీన్ గారు మన జమాఅత్‌లో చేరిన ప్రధములలో ఒక్కరు, వారికి ఇరువురు భార్యలు, ఒక రోజు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు మెహర్ చెల్లించుట ఇస్లాం శాసన విధి, కావున

మహిళలకు తప్పక మెహర్ చెల్లించవలెను అని తెల్పిరి. ఈ విషయం వినిన హకీం గారు నా భార్యలు ఇరువురు నన్ను క్షమించారని తెలిపిరి. అందుకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు నీవు వారి చేతికి మెహరును అందించి క్షమంపజేసుకున్నావా? అని ప్రశ్నించిరి. అందుకు హుజూర్ మాటపూర్వకంగానే మన్నింప జేసుకున్నానని సమాధానం ఇచ్చెను. ముందుగా వారి చేతికి అప్పగించి ఆ తరువాత క్షమింపజేసుకోవాలని హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారు తెల్పిరి. ఇది చాలా అధమ స్థాయి, వాస్తవానికి మెహర్ పైకం మహిళల వద్ద ఒక సంవత్సరము పాటు నిల్వ ఉంచిన తరువాత క్షమింప జేసుకున్నచో అది సమంజసం అగును, హకీం గారికి ఇరువురు భార్యలు, ఒక్కొక్కరికి 500 రూపాయల మెహర్ నిర్ణయించబడెను. హకీం గారు వేరొక చోటు నుండి అప్పు తెచ్చి ఇరువురికి 500 రూపాయలు చేతికి ఇచ్చి గతంలో మెహర్‌ను క్షమించిన విషయం జ్ఞప్తికి ఉండాలి, కావున మీరు ఆ పైకంను తిరిగి ఇవ్వమని అడుగగా, మీరు ఇస్తారని మాకు తెలియనందున మేము క్షమించివేసినాము, కాని ఇప్పుడు మా హక్కు మాకు లభించినందున మేము తిరిగి ఇవ్వలేము అని సమాధానం ఇచ్చిరి. రూపాయలను తిరిగి ఇచ్చెదరనే ఆలోచనతో అప్పు తెచ్చి ఇరువురు భార్యలకు మెహర్ ఇవ్వగా రూపాయలను తీసుకొని తిరిగి ఇచ్చుటకు నిరాకరించినారని హకీం గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారికి విన్నవించుకొనిరి. ఇది విని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చాలా సమయం వరకు నవ్వుకొనిరి, సరైన విధానం ఏమిటనగా ముందుగా మహిళలకు మెహర్ చెల్లించవలెను, ఆ తదుపరి కొంత కాలం గడిచిన పిదప ఆ మహిళ క్షమించి తరిగి ఇచ్చినచో అభ్యంతరంలేదు, కాని చెల్లించకుండానే క్షమింపజేసుకోవడం అనేది అప్పనంగా పుణ్యం సంపాధించుకోవడము లాంటిది. వారు మెహర్ చెల్లించలేదు, చెల్లించే ఉద్దేశం కూడ వారికి లేదు, అందుకే క్షమించమని అడుగుచున్నారని స్త్రీలు భావించెదరు. అందుకే స్త్రీలకు ముందుగా మెహర్ అప్పగించిన తదుపరి వారు సంతోషంతో క్షమించి ఇచ్చినచో అది సరైన విధానం. అలా కాకుండ హక్కు మెహర్ పది లక్షలు నిర్ణయించి అది చెల్లించకుండానే ఆ స్త్రీ క్షమించినచో దాని అర్థం ఏమనగా జేబులో నుండి ఇచ్చేది ఏమియు లేనందున కేవలం నోటి లెక్కలతో సరి పుచ్చుకోవడంలో తప్పు ఏమున్నదని భావించును. అందువలనే స్త్రీలతో హక్కు మెహర్ క్షమింపజేయదలచుకొన్నచో ముందుగా వారికి మెహర్ చెల్లించ వలెయును. కొన్ని సందర్భాలలో స్త్రీలకు వారి అవసరాలను గూర్చి వారికే అవగాహన ఉండదు. ఒకవేళ స్త్రీలకు వారి అవసరాలను గూర్చి అవగాహన లేని సమయంలో ఈ మెహర్‌ను చెల్లించినచో, స్త్రీల తల్లిదండ్రులు వారి నుండి మెహర్ తీసుకొనదల్చినచో అది భావ్యం కాదు. అనగా నేను ఉదాహరించి నట్లుకొందరు వారి కూతుళ్ళ మెహర్ తీసుకొనుటకు ప్రయత్నించెదరు, ఇది మంచి పద్దతి కాదు. ఈ విధానం బానిసలను అమ్మిన విధానం వలె యుండును. ఇలాంటి విధానం సరైనది కాదు.

(ఖుత్బాతే మహమూద్ సంపుటి 9, పుట 217)

అనంతరం జకాత్ (విధి దానము) కూడ కర్తవ్యములలో ఒకటి. దీని నిబంధనలు పూర్తి చేసిన వ్యక్తికి ఇది అనివార్యము. కాని తమ ఆదాయము నంతయు, సంపధనంతయు దైవమార్గములో ఖర్చు చేసే మహానుభావులు కూడ యున్నారు. ఇటువంటి ఒక మహా వ్యక్తి సంఘటనను హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లు తెలిపిరి. నిస్సందేహముగా కొందరిని అల్లాహ్ తఆలా ఇతరుల కొరకు ఆదర్శముగా పుట్టించును. నేను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తో స్వయంగా విన్నానని హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లు తెలిపిరి. ఎన్ని రూపాయలపై దానము చెల్లించాలని ఒకరు ఒక మహాపురుషున్ని ఒక వ్యక్తి ప్రశ్నించగా, 40 రూ॥లలో ఒక్క రూ॥ జకాత్ ఇచ్చుట నీ కొరకు తప్పని సరి అని వారు తెలిపిరి. అందుకు ఆ వ్యక్తి మీరు ఉపయోగించిన పదం " నీ కొరకు" లో గల అర్థం ఏమిటి? విధి దానం ఒక్కొక్కరికి ఒక్కొక్క విధంగా మార్పు చెందుతుందునా? అని మరల ప్రశ్నించెను. అవును మీ వద్ద 40 రూపాయలు ఉన్నచో వాటలో నుండి ఒక్క రూపాయి చెల్లించడం తప్పనిసరి. కాని నా వద్ద 40 రూ॥ యున్నచో 41 రూ॥ చెల్లించుట నా కర్తవ్యమని వారనిరి. ఎందుకనగా అల్లాహ్ తఆలా మీరు సంపాదించి తినమని చెప్పిన స్థాయి మీది. కాని నాకు అతడు ఇచ్చిన స్థానమేమనగా నా ఖర్చులకు అతడే బాధ్యుడు. అవివేకముతో నేను 40 రూ॥లు కూడబెట్టినను నేను ఆ 40 రూ॥ కూడ ఇచ్చెదను. ఒక రూ॥ జరిమానా కూడ చెల్లింతును.( తఫ్సిరే కబీర్ సంపుటి 7, పుట 546) ఇది మహాపురుషుల స్థితి.

కాని ఇతరులు కేవలం ప్రాపంచికులు అయినందున వారు నిస్సందేహముగా ప్రాపంచికమును అర్జించవచ్చును. కాని తమ ధనమును, సమయమును కూడ వినియోగించుము. ప్రార్థన , ధార్మిక పనులలో కూడ తమ కొంత సమయమును వెచ్చించుము. క్షమాపణలు కోరుము. దుఆలు కూడ చేయుము. వారికి అల్లాహ్ తఆలా ఉపకారముగా గౌరవము, ధనము, ప్రఖ్యాతను ప్రసాదించినందున ఉపకారమునకు బదులుగా వాటిలో ఇతరులకు కూడ పంచిపెట్టవలెను.

కొందరు అధిక వ్యాపార ధోరణిలో లేదా ఇతరులను అనుసరించడం లో అధిక వివేకం కలిగియుందురు. జమాఅత్ ఆచారములకు విరుద్ధముగా పనులు చేయుదురు. లేదా ఇస్లాం బోధనకు విరుద్ధముగా యుందును. ఇటువంటి వారు కొందరు పదవులలో కొనసాగుచున్నారు. కొన్ని స్థానిక జమాఅత్‌లు కూడ ఇలాంటి నిర్ణయాలు తీసుకొనును. ఖాదియాన్‌లో ఒకమారు స్థానిక సంస్థ ఒక ఫారమును ప్రచురించినది. ఆ ఫారమును ఒక అనా చొప్పున ఇతరులకు అమ్మడంను ప్రారంభించిరి, ఒక అనాకు నాలుగు పైసాలు, బహుశా ఏదో ఒక నివేదికకు సంబంధించినదై యుండవచ్చును. నేడు కూడ కొందరు ఈ క్రొత్త క్రొత్త పద్దతులను పు:న ప్రారంభించుటకు ప్రయత్నించుచున్నారు. తమ సంప్రధాయాలను మరచి పోవుచున్నారు. మొత్తమునకు హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ (ర) ఆ సమయంలో వారికి నచ్చజెప్పిన విషయంను మీముందు వివరించెదను. వారు(ర) ఇలా తెల్పిరి, నేను జమాఅత్ సభ్యులకు ఉపదేశించునది ఏమనగా! మీరందరు ఇస్లాం బోధనలకు అనుగుణంగా మీ పనులను కొనసాగంచుకొంటూ, హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త (స.అ.స) గారిని ఆదర్శముగా తీసుకొనుము, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఉపదేశాలను ఆచరించుము. కొన్ని రోజుల క్రితమే నాకు ఒక కాగితమును చూపించడం జరిగినది. ఆ కాగితముపై ఫారముల వలే ముద్రణలు ఉండడంను మాత్రమే నేను తిలకించితిని , కాని అది ఒక అనాకు అమ్మబడుతుందని నాకు ఒకరు తెల్పిరి. అంతేగాక మన స్థానిక సంస్థయే దానిని ఆవిష్కరించినట్లు నాకు తెలిసినది. వారు ప్రభుత్వ స్టాంప్‌ను చూడగానే మనము కూడ దానివలే ఒక స్టాంప్‌ను రూపొందించి కొంత పైకంను నిర్ణయించవలెనని వారు ఆలోచించిరి. హంస నడకను అనుసరించి తన నడకను కూడ మర్చిపోయినట్లు వారి స్థితి గలదు. నేను అధికంగా ఈ విషయంపై చర్చించను, కాని హంస కాకి నడకను నేర్చుకోన ప్రయత్నించి తన నడకను మర్చిపోయినట్లు సామెత గలదని తప్పక గుర్తుచేయుదును. ప్రపంచిక ప్రభుత్వాలను అనుకరించవలసిన అవసరం మనకు ఏమి యున్నది, హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఏనాడు ఇలాంటి స్టాంప్‌లు రూపొందించలేదు. ఈ విధముగా శత్రువులకు అనవసరంగా అభ్యంతారాలు వ్యక్తం చేయు అవకాశంను కల్పించడంను వివేకమందురా? ఇలాంటి విషయాల వలనే శత్రువులకు నిందించు అవకాశం లభించును, వీరు దేనిని ఆవిష్కరించుచున్నారో అర్థం కావడం లేదని అందురు. తప్పుడు పనులు చేయువారు ఒకరైతే చెడ్డపేరు మాత్రం జమాఅత్‌కు వస్తుంది. స్థానిక కమిటి సభ్యుల ఉదాహరణ ఈ విధముగానే యున్నది. మరల వారు (ర) ఈ అంశంను పోలిన ఒక ఉదాహరణను ఇచ్చిరి. గుర్దాస్‌పూర్‌లో ఒక వృద్ధుడు ఉండేవాడు, పొడువాటి గడ్డంతో ఎత్తుగా ఉండేవాడు, రేఖ చిత్రములు, లేదా అనుకరణలో నైపుణ్యుడు, ఎవరైన మిత్రులను కలుసుకున్నప్పుడు అస్సలాము అలైకుంకు బదులు అల్లాహు అక్బర్, అల్లాహు అక్బర్ అనేవాడు, అతని సమీపంనకు చేరుకున్నాకా అతని ఉంగరంను పట్టుకొని అల్లాహు అక్బర్ అంటూ గంతులేసేవాడు, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ను కలుసుకొనుటకు అప్పుడప్పుడు వచ్చేవాడు, మన స్థానిక సంస్థ అధ్యక్షులకు గల అనుకరణ లక్షణం అతనికి కూడ గలదు. ఇతరులను అనుకరించి కొందరు తప్పుడు పనులు చేయుదురనే ఉదాహరణను వారు (ర) ఇచట తెల్పుచున్నారు. అతనికి అనుకరణపై చాలా ఆసక్తి ఉండేది, ఆ పేదవాడు కోర్టులో భూసర్వేకు సంబంధించిన ఫైల్స్‌ను పర్యవేక్షించేవాడు, అందువలనే న్యాయమూర్తి కావలనే కోరిక అతనిలో కల్గెను. తద్వారా ఇతరులకు ఫైల్స్ తీసుకరమ్మని ఆదేశించవచ్చునని తలచెను. కాని అతని ఈ కోరిక నెరవేరదని కూడ అతని తెలుసును కావున ఇంట్లో ఒక విధానాన్ని అమలు పర్చనిచ్చయించెను, అది ఏమనగా ఒక ఉప్పు ఫైలును, ఒక నెయ్యి ఫైలును, ఒక మిర్చి ఫైలును, ఒక ఇంధనపు ఫైలును సిద్ధము చేసుకొనెను, కార్యాలయములో పని ముగించుకొని ఇంటికి చేరుకున్న తదుపరి ఒక కట్టను క్రింద వేసుకొని దాని ముందు కూర్చొనును. ఉప్పు తీసుకరమ్మని భార్య అడిగినచో అతడు భార్యను ఉద్దేశించి రీడర్! ఫలాన ఫైలు తీసుకురా! అని అదేశించేవాడు, భార్య ఫైలును తీసుకవచ్చిన పిదప కొద్దిసేపు ఆ ఫైలును చదివి, మంచిది నా ఆదేశానుసారం ఇంత మొత్తములో ఉప్పును చెల్లించాలని ఇందులో వ్రాయగలరని అనేవాడు. ఒక రోజు అతని దురదృష్టం కొద్ది కోర్టులో కొన్ని ఫైల్స్‌ను ఎవరో దొంగిలించిరి. అన్వేషణ ప్రారంభించిరి, ఇతని ఒక పొరుగువాడు అయ్యా మీరు నాకు బహుమానం ప్రకటించనచో నేను ఆ ఫైల్స్ ఎక్కడ ఉన్నవో చెప్పగలనని తెలిపెను. అందుకు వారు సమ్మతించిరి, ప్రతి రోజు తన పొరుగు వారి ఇంట్లో నుండి ఫైల్స్‌ను గూర్చి చర్చ జరుగుచున్నందున వెంటనే అతను ఆ వృద్ధుని చిరునామను తెలిపెను. వెంటనే పోలిసులు వారు తమ ఆయుధాలతో ఆ ఇంటిని చుట్టుముట్టెను, అన్వేషించడం ప్రారంభించిరి. కొద్దిసేపటికి వారికి కొన్ని ఫైల్స్ లభించినవి, వాటిని విప్పి చూడగా, అందులో ఒకటి ఉప్పుకు సంబంధించినవి కాగా, మరొకటి నెయ్యికి సంబంధించినది, మూడవది మిర్చికి సంబంధించినది. ఈ దృశ్యంనే

నేను ఈ రోజు ఇచట చూచుచున్నానని హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ (ర) తెల్పరి. మన మిత్రులు పాశ్చత్య దేశాల వస్తువులు చాలా మంచివని భావించి వాటిని అనుకరించడం ప్రారంభించుచున్నారు, ( ఖుత్బాతే మహమూద్ సంపుటి 16, పుట 229-230) దాని అవసరం ఎంత వరకు గలదని ఎవరు ఆలోచించరు. కావున ఇచట ఏదేని ఒక ఫారము, దాని వెలగూర్చి ప్రశ్న కాదు. మన బోధన, ఆచారములకు విరుద్ధముగా యున్న విషయము నుండి మనము దూరముండుట ఒక ప్రాథమిక సూత్రము. ఏదేని విషయములో ప్రాపంచికములో మనము నకలు చేయవలసి వచ్చినచో మొదట ఇది ప్రాపంచిక నకలు చేయు సంస్థ కాదని గుర్తుంచుకోవలెను. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మీ కొరకు గొప్ప ఆదర్శమని అల్లాహ్ తఆలా తెలిపెను. కనుక వారిని అనుసరించవలెను. ఈ కాలములో అల్లాహ్ తఆలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను మన కొరకు ఆదర్శముగా పంపెను. తమ యజమానితో నేర్చుకొని వారు మనకు నేర్పిన ఆదర్శము ప్రకారము మనము నడవవలెను.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఒక సంఘటన ఇట్లు తెలిపిరి. నాకు గుర్తున్నది. అది హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జీవితములోని చివరి సంవత్సరము. లేదా వారి తరువాత మొదటి ఖిలాఫత్ రమజాన్ కావచ్చును. మొత్తమునకు వేసవి కాలము వలన లేదా సెహ్రీ సమయమున నీళ్లు త్రాగ నందుకు ఒక ఉపవాసములో నాకు తీవ్ర దాహము వేసెను. నేను స్పృహ తప్పి పడిపోవుదునని నాకు భయం కలిగినది. సూర్యాస్తమయమునకు ఒక గంట మిగిలియుండెను. నేను అచేతనంగా ఒక మంచంపై పడిపోయాను. ఎవరో ఒకరు నా నోట్లో నీళ్లు, పాన్ పోసినట్లు నేను స్వప్నములో చూచినాను. నేను దానిని పీల్చినాను. తద్వారా దాహము దూరమైనది. ఆ స్థితి దూరమైనప్పుడు దాహం నామరూపాల్లేకుండా పోయినట్లు నేను భావించినాను. ఈ విధముగా అల్లాహ్ తఆలా నా దాహమును దూరము చేసెను. దాహము దూరమైనందున నీళ్లు త్రాగే అవసరము లేకుండెను. అవసరము పూర్తి చేయుటయే అసలు ఉద్దేశము. దానికి సరిపోవు సామాగ్రితో పూర్తి కావచ్చును లేదా ఆ కోరిక లేకుండా చేయవచ్చును.

ఫలానా స్త్రీతో నా వివాహం జరుగుటకు మీరు దు:ఆ చేయగలరని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నకు ఒక వ్యక్తి లేఖ వ్రాసెను. ఆ స్త్రీతో వివాహమే జరుగని లేదా అయిష్టతే కలుగని మేము దు:ఆ చేయుదుము కాని వివాహపు నిబంధన ఉండకూడదని హుజూర్ సమాధానం ఇచ్చిరి. హజ్రత్ గారు దు:ఆ చేసిరి, ఆ స్త్రీ పట్ల తనకు అయిష్టత ఏర్పడదని కొన్ని రోజుల తరువాత ఆ వ్యక్తి నుండి మరల ఒక లేఖ వచ్చెను. హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ (ర) ఇలా తెల్పిరి, కొన్ని రోజుల క్రితం ఒక వ్యక్తి నుండి నాకు కూడ ఇలాంటి ఒక లేఖ వచ్చినది. అందుకు నేను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సాంప్రధాయంను పాటించుతు ఆ వ్యక్తికి సమాధానం ఇవ్వగా, ఆ స్త్రీ పట్ల తనకు అయిష్టత కల్గినదని అతను కొన్ని రోజుల తరువాత నాకు కబురు పంపెను. అల్లాహ్ తాలా రెండు విధాలుగా సహాయంను అందించును. అనగా ఏ కోరికైతే వారి హృదయంలో జనించినదో దానిని తీర్చవచ్చును, లేదా వారి మనస్సు నుండి ఆ కోరికనే తొలగించవచ్చును. ఈ విషయమును సదా గుర్తుంచుకోవలెను. ఇదే విధముగా దుఆ చేయవలెను. అసలు విషయమేమనగా అల్లాహ్ తఆలా ప్రీతిని పొందుట, అతని నిర్ణయమునకు ప్రాధాన్యత నిచ్చుచు దుఆ చేయుట.

ఫలానా చోట వివాహ సంబంధము కుదురవలసి యున్నది. దుఆ చేయగలరని ఇప్పటికి నాకు కొందరు ఉత్తరములు వ్రాయుదురు. దు:ఆతో ప్రయత్నము కూడ చేయగలరని, మరియు వారి తల్లిదండ్రులకు, అక్కడి వ్యవస్థకు కూడ చెప్పగలరు. లేనిచో నేను అంతమైపోవుదునని, మరణింతునని, రెండవ వ్యక్తి కూడ మరణించునని వ్రాయుదురు. ఇవి అనవసర, పనికిమాలిన మాటలు. మనసుకు శాంతి కలుగుట, సంతానము కొనసాగుట వివాహ అసలు ఉద్దేశము. అల్లాహ్ తఆలాతో అతని శుభములను కోరవలెను. అల్లాహ్ తఆలా దృష్టిలో మేలైనచో జరగవలెను లేనిచో మనసు నుండి కోరిక దూరము కావలెను. ఈ ప్రాపంచిక ప్రేమలు వాస్తవానికి తాత్కాలికమైనవి. ప్రాపంచిక ప్రేమ కూడ అల్లాహ్ తఆలా ప్రీతి కొరకే కోరవలెను. ఇలా జరిగినచో ప్రాపంచిక ప్రేమ కూడ పుణ్యమగును. అప్పుడు సదా మనసుకు శాంతి, సంతృప్తి కలుగును.

ప్రపంచములో ఏ వస్తువు కూడ స్వతహాగా నష్టపూరితము కాదను విషయమును తెలుపుచు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. ఒక అపరిపక్వపు ఫలము కూడ విషమే. దానిని ఆరగించినచో అనేక మంది మరణింతురు. కాని లక్షలాది మంది దాని వలన రక్షింపబడుదురు కూడ. అనగా చికత్సకు ఉపయోగించబడును. ఇలాగే అఫ్యూన్ చాలా వినాశనకరమైనది. కాని దానిలో వినాశనమునకు భిన్నంగా అనేక ప్రయోజనములు గలవు. వైద్యములోని సగం మందులలో అఫ్యూన్ వాడుతారని వైద్యులే స్వీకరించినట్లు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం తెలిపేవారు. దీనిలో గల లాభములను అంచనా వేయుట కూడ చాలా కష్టమే. ఎప్పుడైతే మానవునికి అస్వస్థత మరియు వాంతులు కలుగునో, మానవునికి నిద్రపట్టదో, బాధను తట్టుకోలేక ఆత్మహత్య చేసుకొను నుటకు సిద్ధపడును. అప్పుడు అలాంటివారికి అఫ్యూన్ టికా వేయడం జరుగుతుంది. తద్వారా వారికి వెంటనే ఉపశమనం కల్గుతుంది. కనుక ప్రపంచములో స్వతహాగా నష్టము కలిగించే వస్తువు లేదు. దురుపయోగమే నష్టము కలిగించును. అది మానవుని తప్పిదముల వలన జరుగును. అందువలనే హజ్రత్ ఇబ్రహీం అలైహిస్సలాం రోగమును తనవైపు నుండి, స్వస్థత దేవుని నుండి కల్గునని నిర్ధారించెను. కాని మన దేశంలో ఒక ముసల్మాను అల్లాహ్ తాలాపై విశ్వాసంను పెంచుకొని ఏదేని పనిలో అపజయము పొందనచో నేను పూర్తిగా ప్రయత్నించినాను కాని దేవుడే నాకు అన్యాయం చేసినాడని ఆవేదన వ్యక్తం చేయును, అనగా ఘనత తనదిగా, దోషం దేవునిదిగా చెప్పుకొనును.

(తఫ్సీరే కబీర్ , సంపుటి 7, పుట 169-170)

అందువలనే ఎల్లప్పుడు గుర్తుంచుకోవలసినది ఏమనగా! ఏదేని పనికి మంచి ఫలితము లభించినచో అల్లాహ్ తఆలా నన్ను సఫలం చేసినాడని అల్‌హందులిల్లాహ్ అనుట స్వచ్ఛమైన విశ్వాసి పని. దుష్ఫలితము ఏర్పడినచో ఇన్నాలిల్లాహి వఇన్నా ఇలైహి రాజివూన్ చదివి నా తప్పిదముల వలన అసఫలమైనానని భావించుకోవలెను. తప్పిదములను తనవిగా భావించి, సఫలమైనచో అల్‌హందులిల్లాహ్ అని కృతజ్ఞతలు తెలుపువారికే అల్లాహ్ తఆలా యొక్క శుభములు లభించును. అలాంటి వారిపై అల్లాహ్ తాలా తన కరుణను కురుపించును. సఫలములను నా దాసుడు నాతో జోడించును కనుక నేను అతనికి మరిన్ని సఫలములను అందించుతానని అల్లాహ్ తఆలా మరల తెలిపెను.

కొన్ని సాధారణ విషయములు పెద్ద పెద్ద ఫలితములను అందించును. ఈ విషయమును తెలుపుచు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఒక ఖుత్బాలో ఇట్లనిరి. ఒక స్త్రీ సంఘటనను ఇట్లు వినిపించగా నేను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంతో విన్నాను. ఆమెకు ఒక్క కుమారుడు మాత్రమే యుండెను. అతడు యుద్ధమునకు వెళ్ళుచు తన తల్లితో మీరు నాకు ఒక వస్తువును సూచించుము, ఒకవేళ నేను తిరిగి వచ్చినచో దానిని మీకు బహుమానంగా తీసుకవచ్చెదను, దానిని చూసి మీరు సంతోషించెదరు అని అడిగెను. అందుకు తల్లి నీవు క్షేమంగా తిరిగి వచ్చినచో అదే నాకు సంతోషం అని సమాధానం ఇచ్చెను. కాని కుమారుడు పదే పదే ప్రశ్నించసాగెను, అందుకు ఆ తల్లి మంచిది, నీవు నా కొరకు అంతగా ఏదైన తీసుకరాదలచినచో మాడిన రొట్టె ముక్కలు ఎన్ని తీసుకరాగలిగితే అన్ని తీసుకరాగలవు, వాటి ద్వారానే నేను ఆనందపడగలను అని సమాధానం ఇచ్చెను. దీనిని చిన్న విషయంగా భావించిన ఆమె కుమారుడు ఇదిగాకా మరేదైన కోరుకొమ్మని వేడుకొనెను, అందుకు ఆ తల్లి ఆ రొట్టెలే నాకు అన్నింటికన్న సంతోషంను కల్గించునని మరల సమాధానం ఇచ్చెను. మెత్తమునకు అతడు యుద్ధమునకు వెళ్లెను, ఎప్పుడు రొట్టెలు చేసిన అతడు కావలెనని కొన్ని రొట్టెలను మాడగొట్టెవాడు. ఫలితంగా మాడన రొట్టెలు ఎక్కువగా ప్రోగుచేయవచ్చునని భావించెను. రొట్టెలో మంచి భాగంను తాను తినేవాడు, మాడిన భాగంను సంచిలో దాచిపెట్టేవాడు. కొంత కాలము తరువాత అతడు ఇంటికి తిరిగిరాగా మాడిన రొట్టె ముక్కల కొన్ని సంచులు తీసుకొచ్చి తన తల్లి ముందట పెట్టెను. ఆమె వాటిని చూసి చాలా సంతోషించెను. ఆ కుమారుడు అమ్మా నీవు చెప్పినట్లు నేను ఆచరించినాను కాని దిందులో గల రహస్యం ఏమిటో నాకు ఇప్పటికి అర్థం కాలేదని ప్రశ్నించెను. అందుకు అతని తల్లి నీవు వెళు ్ళచున్న సమయంలో దీని రహస్యం చెప్పడం సబబు కాదు. అందుకే అప్పుడు చెప్పలేదు కాని ఇప్పుడు చెప్పెదను వినుము అని ఇలా చెప్పసాగెను. మానవునికి చాలా జబ్బులు సరిగా ఉడికి ఉడకని ఆహారంను ఆరగించడం వలన వచ్చును. అందుకే నేను నిన్ను మాడిన రొట్టెలు తీసుకరమ్మని అడిగినాను. అందుకు నీవు ఆ రొట్టెలను తెచ్చుటకు రొట్టెలను బాగా కాల్చెదవు, అప్పుడు మంచిగా ఉడికిన భాగంను నీవు ఆరగించి, మాడిన రొట్టెలను ప్రోగు చేసితివి. దీని ద్వారా నీ ఆరోగ్యం క్షేమముగా యుండును. ప్రస్తుతం ఆ విధముగానే జరిగినది.

( ఖుత్బాతే మహమూద్ సంపుటి 5, పుట 188-189)

ఇది చూడడానికి చిన్న విషయం. ఒకవేళ ఆ తల్లి తన కుమారుడిని రొట్టెలను బాగా కాల్చి తినుము అని చెప్పినచో అందుకు ఆ కుమారుడు నేను ఏమైన చిన్న పిల్లవాడినా, యువకుడిని పచ్చిగా ఉన్న రొట్టెలను కూడ తినగలనని కూడ అనవచ్చును. వాస్తవానికి నేడు కూడ అనేకులు మూర్ఖత్వంను ప్రదర్శించుతూ సరిగా కాలని రొట్టెలను కూడ ఎంతో ఆసక్తితో తినడంను నేను కూడ చూస్తున్నాను. మొత్తమునకు తల్లి మాట కుమారుడి ఆరోగ్యమునకు కారణమయ్యెను. హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ (ర) మరల ఇలా తెల్పిరి; ఈ పీఠికను నేను మీకు ఎందుకు తెలుపుచున్నాను అనగా దు:ఆ ఆమోదము పొందుటకు తెల్పిన విషయాలను కూడ కొందరు చిన్న చిన్న విషయాలుగానే భావించుతారు, అంతేగాకా ఈ విషయాలన్ని మాకు పూర్వం నుండే తెలుసును అని కూడ అందురు. కాని పూర్వం నుండి తెలిసిన కూడ వాటిని ఆచరించి చూపరు. దు:ఆ ఆమోదము పొందుట కొరకు రెండు ప్రాథమిక సూత్రములు గలవని అల్లాహ్ తాలా తెల్పుచున్నాడు. వాటిని గుర్తుంచుకోవలెను.

فَلْيَسْتَجِيبُوا لِي وَلْيُؤْمِنُوا بِي అనగా వారు నా మాట నమ్మవలెను, నన్ను విశ్వసించ వలెను. ఇవే కాక ఇంకా అనేక విషయములు గలవు. దురూద్ పంపుము, దానములు చేయుము. ఈ రెండు విషయాలను గూర్చి పవిత్ర ఖుర్ఆన్‌లో తెల్పడమైనది. ప్రజలు మాకు ఆ విషయాలు తెలుసునని అంటారు, కాని వారు ఆ విషయాలను ఆచరించి చూపరు. మేము చాలా దుఆలు చేసినాము, అల్లాహ్ తఆలా మా దుఆలను ఆమోదించడం లేదని అనేకులు నాకు లేఖలు వ్రాయుదురు. ఇది అల్లాహ్ తఆలాను నిందించినట్లగును. వాస్తవానికి ఇది విశ్వాస బలహీనత కూడ. కొంత కాలము క్రితం ఒక వ్యక్తి నా వద్దకు వచ్చి నేను చాలా దుఆలు చేసినాను, నా దుఆలు ఆమోదించబడలేదు, కారణమేమిటని అడుగెను. నేనతనితో అల్లాహ్ తఆలా ఇట్లనెను. فَلْيَسْتَجِيبُوا لِي وَلْيُؤْمِنُوا بِي నా ఆదేశములను పాటించుము. అల్లాహ్ తఆలా ఆదేశములన్నిటిని నీవు తూచ తప్పక పాటించుచున్నావా ? అని ప్రశ్నించగా, లేదని అతడు సమాధానం ఇచ్చెను. కనుక మొదట మనము మన స్థితులను, మనమెంత వరకు పాటించు చున్నామో గమనించుకోవలెను. మరల "ఫల్ యూమినూ బి" పై కూడ ఆచరించడం లేదు. అందువలనే మన దు:ఆ ఆమోదించబడలేదు. ఒకవేళ మన ఆలోచనల ప్రకారం మన దు:ఆ ఆమోదించబడనిచో అందుకు గల కారణం మనము బహిర్గతంగా వాటి నిబంధనలను పూర్తి గావించలేదు. అందువలనే మన విశ్వాసం బలహీనమైనది. నేను పైన తెల్పినట్లుగా హజ్రత్ ఇబ్రహీం అలైహిస్సలాం వంటి విశ్వాసం మనలో ఉండవలెను. అది ఏమనగా మన బలహీనతలకు మనమే కారకులమని, సాఫల్యానికి మూలం అల్లాహ్ తాలా యేనని మనము విశ్వసించవలెయును. ఒకవేళ ఈ పరిస్థితి నెలకొన్నచో తన దు:ఆలు ఆమోదించబడుతాయని నా భక్తుడు నాపై నమ్మకంను పెంచుకొనును. అప్పుడు అల్లాహ్ తాలా దు:ఆలను స్వీకరించును. అల్లాహ్ తఆలా తన ఆదేశములను పాటించు అనుగ్రహము మనకు కలిగించుగాక! మన విశ్వాసములను దృఢపరచుగాక! మన దుఆలకు కూడ ఆమోద స్థాయి కలిగించుగాక!

నమాజ్ తరువాత నేనొక పరోక్ష అంత్యక్రియ ప్రార్థన కూడ చదివింతును. ఇది సయ్యద్ అసదుల్ ఇస్లాం షాహ్ గ్లాస్కో గారిది. వీరు సయ్యద్ నయీమ్ షాహ్ గారి కుమారులు. వీరి తండ్రి కూడ, తాత కూడ పాత వంశీయులు, సేవ చేయువారు కూడ. 24 మార్చి 2016వ తేదీన 40 సం॥ల వయసులో ఒక అల్లరిమూకాల దాడిలో మృతిచెందినారు. انا لله وانا اليه راجعون వీరు 24 మార్చిరోజున తన దుకానం ఎదుట తీవ్రగాయాలతో పడి యుండిరి. అక్కడి నుండి వారిని హస్పిటల్‌కు తీసుక వెళ్ళగా అప్పటికే వారు మరణించినట్లు తెలసినది. వారు అహ్మది అయినందు వలనే వారిని హత్య చేయడం జరిగినది. మొత్తమునకు వారు ప్రాణ త్యాగం చేసి అమరత్వపు స్థాయిని పొందినారు, ప్రెస్ మరియు ప్రభుత్వాధి కారులు చాలా విచారమును వ్యక్త పరుస్తు బాధ పడిరి. ఇక్కడి మరియు అక్కడి ప్రభుత్వాలు విద్రోహ చర్యలకు పాల్పడేవారిని అడ్డుకోవాలి, అలా కాకుండ ఒకవేళ ఇచట కూడ మౌల్వీలకు స్వేచ్ఛను ప్రసాధించినచో ఇతర ముస్లిం దేశాలలో మౌల్వీలు సృష్టించే అల్లరులు, హింసయుత వాతవరణము కూడ అనతి కాలంలో ఇచట కూడ నెలకొనును. వీరు 1974లో రబ్వాలో జన్మించిరి. నుస్రత్ జహాఁ అకాడమి నుండి వీరు ఎఫ్-ఎస్-సిలో ఉత్తీర్ణత సాధించిరి. 1998లో గ్లాస్కోకు చేరుకొని తన తండ్రి వ్యాపారములను కొనసాగించుచుండిరి. వసియ్యత్ వ్యవస్థలో వీరు సభ్యులు, క్రమం తప్పకుండా చందా చెల్లించేవారు, ఖుద్దాముల్ అహ్మదియ్య నివేధిక ప్రకారం వీరు ఇజ్తిమాలలో, యువకుల కార్యక్రమాలలో చురుకుగా పల్గొనేవారు. చందాలు క్రమం తప్పకుండా చెల్లించేవారు, క్రమం తప్పకుండా జుమా నమాజ్‌కు వచ్చేవారు. వీరు డా॥ నసీరుద్దీన్ ఖమర్ సదర్ అన్జుమన్ అహ్మదియ్య ఖాదియాన్ విశ్రాంత ఉద్యోగుల అల్లుడు. రీజ్నల్ అమీర్ గారిట్లు వ్రాసిరి. నేను చివరిగా వారితో భేటి అయినప్పుడు ఖిలాఫత్‌తో సంబంధమును వ్యక్తపరచిరి. అహ్మదియ్యత్‌ను వీడిరని కొందరికి అపోహ గలదు. ఇది వాస్తవము కాదు. వారు అహ్మదీయులే. అహ్మదియ్యత్ వల్లనే వీరమరణం పొందిరి. చివరి వరకు క్రమం తప్పకుండ యువకుల, జమాఅత్ ప్రోగ్రాములలో పాల్గొనేవారు.

కబాబీర్ మురబ్బి శంషోద్దిన్ గారు ఇలా వ్రాసిరి, అసద్ గారి భార్య ఖాధియాన్‌కు చెందినది. వారి భార్య శంషోద్దిన్ గారి భార్య యొక్క పిన్నాన కూతురు. వారు ఇలా వ్రాసిరి, కొన్ని సంవత్సరాల క్రితం రెండు మార్లు అసద్ గారింటికి వెళ్ళు అవకాశం లభించినది. ప్రతి సారి ఒక్కొక రాత్రి వారింటిలోనే ఉండే అవకాశం కూడ దక్కినది, రెండు సార్లు వారు కేవలం జమాఅత్ యొక్క శిక్షణ, ప్రచార కార్యక్రమాల గూర్చియే సంభాషణలు కొనసాగినవి, ఇంతకు మించి మరే విధమైన ప్రాపంచిక విషయాల గూర్చి మాట్లాడుకోలేదు. రెండు రాత్రులలో వారిని నమాజ్ తహజ్జుద్ సల్పుతుండగా చూసినాను. అల్లాహ్ తఆలా వారితో క్షమా, కరుణ గుణములతో వ్యవహరించుగాక! వారి సంబంధీకులకు, తల్లిదండ్రులకు, భార్యకు సహనము, శాంతి కలిగించుగాక! *(ఆమీన్)*

❁❁❁

మన సాధారణ ముస్లిం సోదరులు ప్రవేశపెడుచున్న ఖత్మె నబువ్వత్ భావమును ఖండించుచున్నది.

గౌ॥ శ్రో॥ ఖాతమున్నబియ్యీన్ సూక్తి భావమును అందరికంటే ఎక్కువ సయ్యద్నా హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం అర్థము చేసుకునేవారు. కనుక ఈ విభేదమునకు పరిష్కారమును మనము పవిత్ర ఖుర్ఆన్ తరువాత ప్రవక్త దర్బారులో అన్వేషించెదము. ఖాతమున్నబియ్యీన్ సూక్తి హిజ్రి 5వ సం॥లో అవతరించినదని చరిత్ర ద్వారా నిరూపితమగుచున్నది. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం సుపుత్రుడు హజ్రత్ ఇబ్రాహీమ్ హిజ్రి 9వ సం॥లో మృతి చెందిరి. వారి మరణము సందర్భమున హుజూర్ (స) ఇట్లనిరి. لَوْ عَاشَ لَكَانَ صِدِّيقًا نَبِيًّا *(ఇబ్నె మాజా సంపుటి 1 కితాబుల్ జనాఇజ్ పుట 237)*
అనగా ఇబ్రాహీమ్ (రజి) జీవించి యుంటే తప్పక సత్యమైన సందేశహరుడు అయ్యే వారు. ఖాతమున్నబియ్యీన్ సూక్తి అవతరించి 4 సం॥ అయిన తరువాత హుజూర్ అక్రమ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ పదములను పలికిరి. అయినను ఇబ్రాహీమ్ (రజి) జీవించి యుంటే తప్పక సత్యమైన సందేశహరుడు అయ్యేవారని వారనిరి. మన వ్యతిరేక ఉలమాలు చెప్పిన విధముగానే ఖత్మె నబువ్వత్ భావము యుండినచో ఇబ్రాహీమ్ (రజి) జీవించి యున్నను సందేశహరుడు కాకుండునని అనేవారు. ఎందుకనగా ఇందుకు ఖాతమున్నబియ్యీన్ సూక్తి అవరోధముగా మారును. కాని హుజూర్ (స) అలా అనలేదు. ఇబ్రాహీమ్ (రజి) జీవించి యుంటే తప్పక సత్యమైన సందేశహరుడు అయ్యేవారని అన్నారు. ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖాతమున్నబియ్యీన్ అయినను ముహమ్మదీయ సమాజములో ప్రవక్తృత్వ ద్వారము తెరిచియున్నదని తెలుపుటకు ఇది స్పష్టమైన, గట్టి సాక్ష్యము. వారినే మనము సమాజపు ప్రవక్త అని అందురు.

ఫిఖ హన్ఫియా ప్రముఖ ఇమామ్ ముల్లా అలీ ఖారి(హి॥1014. క్రీ॥శ॥1606) ఈ హదీసును వివరించుచు ఇట్లనిరి.

(మౌజూఆత్ కబీర్: 58-59) అనగా ఇబ్రాహీమ్ (రజి) జీవించి యుండినచో ప్రవక్త అయ్యేవారు. ఇదే విధముగా ఉమర్ (రజి) ప్రవక్త అయ్యేవారు. వీరిద్దరు వారి అనుకరణలోనే యుండేవారు. కనుక ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ వ్యాఖ్యానము (ఇబ్రాహీమ్ జీవించియుండినచో ప్రవక్త అయ్యేవారు) ఖాతమున్నబియ్యీన్ సూక్తికి విరుద్ధము కాదు. ఎందుకనగా ఈ సూక్తి భావమేమనగా వారి సమాజమును రద్దు చేయు ప్రవక్త రాలేడు, వారి సమాజమునకు చెందని ప్రవక్త కూడ రాలేడు. ఇదే విశ్వాసమును తెలుపుచు అహ్మదియ్య జమాఅత్ స్థాపకులు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. "ఒక సమాజపు వ్యక్తి కేవలము ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుకరణ వలన దైవవాణి, సువార్తవాణి ప్రవక్తృత్వ స్థాయి పొందినచో, సందేశహరుని పేరుతో సత్కరించబడినచో దీని వలన ప్రవక్తృత్వ ముద్ర తొలగిపోదు. ఎందుకనగా అతను సమాజపు వ్యక్తి, అతని స్వంత ఉనికి ఏమియును లేదు. అతని విశిష్టత అతను అనుసరించిన ప్రవక్త విశిష్టత. అతడు ప్రవక్త మాత్రమే అనబడడు, ప్రవక్త, సమాజపు వ్యక్తి అని అనబడును. కాని సమాజపు వ్యక్తి కాని ప్రవక్త వచ్చినచో ఖత్మె నబువ్వత్‌నకు విరుద్ధము ఏర్పడును."

*(చశ్మ మసీహీ: 69 హాషియా)*

శ్రో॥ హజ్రత్ ఆయిషా రజియల్లాహు తాలా అన్‌హా విద్యా స్థాయి చాలా గొప్పదని ముస్లిములందరి ఏకగ్రీవ నమ్మకము. వారు ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర సతీమణి. పవిత్ర ఖుర్ఆన్ భావములను అర్థము చేసుకొనుటలో ప్రత్యేక నైపుణ్యము కలిగియుండిరి. పెద్ద పెద్ద అనుచరులు వారితో సందేహాలు అడిగేవారు. వారిట్లనిరి. قُولُوا إِنَّهُ خَاتَمُ الْأَنْبِيَاءِ وَلَا تَقُولُوا لَا نَبِيَّ بَعْدَهُ *(దుర్రె మన్సూర్ : సంపుటి 5 పుట 204)* అనగా ఓ ప్రజలారా! ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖాతముల్ అన్బియా అని అనగలరు. కాని వారి తరువాత ఎటువంటి ప్రవక్త రాడని అనకుము. ఇప్పుడు చెప్పండి! తమ తప్పుడు అభిప్రాయముపై మొండిగా వ్యవహరించుచున్న నేటి ముల్లాల పవిత్ర ఖుర్ఆన్ పట్ల వివేకము ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం, హజ్రత్ ఆయిషా (రజి) కంటే ఎక్కువా ?

హజ్రత్ ఆయిషా రజియల్లాహు తాలా అన్‌హా గారి ఈ వాఖ్యమును వివిధ గొప్ప విద్యావంతులు బలపరచినారు. దీనికిట్లు భావము తెలిపిరి. ఇక ముందు ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సమాజమును రద్దు చేయు, వారి సమాజమునకు చెందని ఎటువంటి ప్రవక్త రాలేడు. కనుక సమయ భావం వలన ఆ గొప్ప విద్యావంతుల పేర్లను మాత్రమే వెల్లడించగలను.

EDITOR
SYED RASOOL NIYAZ
SUB EDITOR: MOHAMMAD AKBAR
Mobile. :(+91) 9948692101
e-mail :badartel001@gmail.com
website:www.akhbarbadarqadian.in
:www.alislam.org

Title Code: PUNTEL00001

The Weekly **BADAR** Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్

Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516

Vol.1. Thursday 05 May 2016 Issue No.9

MANAGER
NAWAB AHMAD
Mobile. : (+91) 94170-20616
Tel : (+91)-1872-224757
e-mail :managerbadrqnd@gmail.com
ANNUAL SUBSCRIPTION:Rs.300/-


**(1)** షేఖుల్ ఇమామ్ హజ్రత్ ఇబ్నె ఖయ్యిమ్, (మరణము 267 హిజ్రి) **(2)** ఆసియాలోని భారత, పాకిస్తాన్ ప్రముఖ ముహద్దిస్, విద్యావంతులు హజ్రత్ ఇమామ్ ముహమ్మద్ తాహిర్: (మరణము హిజ్రి 986, క్రీ॥శ॥1578) **(3)** ఖుతుబుల్ అఖ్తాబ్ ఇమామ్ రబ్బాని ముజద్దిద్ అల్ఫె సాని హజ్రత్ షేఖ్ అహ్మద్ ఫారూకీ సర్‌హింది. (మరణము:హిజ్రి 1034, క్రీ॥శ॥1624) **(4)** ఇస్లాం ప్రపంచములో ప్రముఖ, గొప్ప సూఫీ, ప్రఖ్యాత రచయిత, ప్రముఖ ముతకల్లిమ్ హజ్రత్ ఇమామ్ అబ్దుల్ వహాబ్ షీరాని. (మరణము: హిజ్రి 976, క్రీ॥శ॥1568) **(5)** ఆరవ శతాబ్దపు ప్రముఖ హిస్పానీ విశ్లేషకులు షేఖ్ అక్బర్ హజ్రత్ ముహియుద్దీన్ ఇబ్నె అరబి (రహ్మా): (మరణము: హిజ్రి 638, క్రీ॥శ॥ 1240) **(6)** 12వ శతాబ్దపు ముజద్దిద్, భారత దేశములో పవిత్ర ఖుర్‌ఆన్ ప్రథమ పారసీక అనువాదకులు హజ్రత్ సయ్యద్ వలియుల్లాహ్ షాహ్ ముహద్దిస్ ఢిల్లీ (మరణము: హిజ్రి 1171, క్రీ॥శ॥1762) **(7)** అహ్లె సున్నత్ ప్రముఖ విద్యావంతులు హజ్రత్ మౌలానా అబుల్ హసనాత్ అబ్దుల్ హై లఖ్నవీ ఫిరంగీ ముహల్లా : (మరణము: హిజ్రి 1304, క్రీ॥శ॥ 1886) **(8)** మౌలానా ముహమ్మద్ ఖాసిమ్ నానూత్వీ గారు: (మరణము: క్రీ॥శ॥ 1880) **(9)** దారుల్ ఉలూమ్ దేవుబంద్ మాజీ నిర్వాహకులు ఖారీ ముహమ్మద్ తయ్యిబ్ గారు. ఖత్మె నబువ్వత్ భావము అహ్మదియ్య జమాఅత్ చేయు చున్న విధముగానే అనేకులైన వీరందరు చేసిరి. ఖత్మె నబువ్వత్‌ను సమాజ ఏకగ్రీవ విశ్వాసమని చెప్పుకునే వారు ఎంతటి తప్పిదమైన భావములో యున్నారో గ్రహించగలరు. అహ్మదియ్య జమాఅత్ స్థాపకులు ఇట్లు తెలిపిరి.

"నూతన శాసన ఆదేశములతో కూడిన ప్రవక్తృత్వము మాత్రమే అంతమైనది లేదా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుకరణను వీడి ప్రకటించబడని దావా. కాని ఒక వ్యక్తిని దైవవాణిలో అల్లాహ్ తఆలా సమాజపు వ్యక్తిగా అభివర్ణించగా రెండవ వైపు అతని పేరు సందేశహరుడని నిర్ణయించినచో ఈ దావా పవిత్ర ఖుర్‌ఆన్ నకు విరుద్ధము కాదు. ఎందుకనగా ఈ ప్రవక్తృత్వము సమాజపు వ్యక్తి అయినందున ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తృత్వమునకు ఛాయగా యుండును. పూర్తి స్థాయి స్వతంత్ర ప్రవక్తృత్వము కాదు."

*(జమీమ బరాహీనె అహ్మదియ్య 5వ భాగము పుట 177-178)*

తమ ప్రవక్తృత్వ బిరుదు గురించి వారిట్లనిరి.

"ఈ సత్కారము ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుకరణతో నాకు లభించినది. నేను ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సమాజ వ్యక్తిని కానిచో, వారిని అనుకరించనిచో ప్రపంచములోని పర్వతములకు సమానంగా నా కర్మలు యుండినను ఈ దైవవాణి సత్కారము పొందేవాడిని కాదు. ఎందుకనగా ఇప్పుడు ముహమ్మదీయ ప్రవక్తృత్వము తప్ప మిగతా ప్రవక్తృత్వములన్నియు అంతమైనవి. శాసనముతో కూడిన ఏ సందేశహరుడు రాలేదు. కాని ముందుగానే సమాజపు వ్యక్తి అయిన శాసనరహిత సందేశహరుడు రావచ్చును. ఇదే తరహాలో నేను సమాజపు వ్యక్తిని, ప్రవక్తను కూడ." *(తజల్లియాతె ఇలాహియ్య : పుట 24)*

సారాంశమేమనగా ఖత్మె నబువ్వత్ అర్థము వరమును అంతము చేయుట కానే కాదు. ఇలా భావించినచో వారు ప్రపంచ దయాసాగరులైనను ఆధ్యాత్మిక సర్వ స్థాయిలను మూసివేసిన వారగుదురు. తద్వారా ఇలా వారి అవమానము ఏర్పడును. ఏ విధముగాను ఇది సమంజసము కాదు. ఇక ముందు అన్ని రకాల ఆధ్యాత్మిక వరములు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుకరణ, విధేయతతోనే లభించుననుట నిజమైన విషయము.

ఖత్మె నబువ్వత్ రక్షణ అను పునాది రహిత దావాదారులు తమ ఆత్మ పరిశీలన చేసుకొన్నచో వారే అందరి కంటే పెద్ద ఖత్మె నబువ్వత్ తిరస్కృతులని తేలిపోవును. ఎందుకనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత ముహమ్మదీయ సమాజము సంస్కరణ కొరకు అల్లాహ్ తఆలా ప్రవక్త అయిన హజ్రత్ ఈసా అలైహిస్సలాం అవతరింతురని వారు విశ్వసించుచున్నారు. ఒక వైపు అన్ని రకాల ప్రవక్తృత్వము ముగిసినదని వాదించుచున్న వ్యక్తి రెండవ వైపు ఒక్క శ్వాసలోనే అల్లాహ్ ప్రవక్త ఈసా అవతరింతురని అంటున్నందున ఖత్మె నబువ్వత అక్కడికి పోయినది ? لَا نَبِیَّ بَعْدِیْ ఏమైనది. సామాన్య ముస్లిములను చేయుచున్న స్పష్టమైన మోసమిది.!!

నేడు భూమండలంపై ఖత్మె నబువ్వత్ గొప్ప స్థాయి రక్షణలో హృదయపూర్వక సేవలు కేవలం అహ్మదియ్య జమాఅత్ మాత్రమే అందించుచున్నది. ప్రపంచ అవిశ్వాస, శిలువ మైదానములలో పవిత్ర కలిమ لَا اِلٰهَ اِلَّا اللّٰهُ مُحَمَّدٌ رَّسُوْلُ اللّٰهِ దైవ ఏకత్వ పిలుపును మారుమ్రోగించుచు ఇస్లాం నిజమైన, కాంతి వంతమైన, అందమైన ముఖము ను ప్రపంచము ముందు ప్రదర్శించుచ్నుది. ఫలితముగా ఇస్లాం, ఇస్లాం స్థాపకులను దూషించేవారు నేడు ఖాతమున్నబియ్యీన్ హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం బానిసత్వములో గర్వ పడుచు రేయింబవళ్లు వారిపై దురూద్ పంపు వారైనారు.

శ్రో॥ తహఫ్ఫుజ్ ఖత్మె నబువ్వత్ సంస్థలను ఏర్పాటు చేసుకొని సాధారణ ప్రజలను తప్పుద్రోవ పట్టించుచున్న వారు కాస్త గమనించగలరు. సయ్యద్నా హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ అలైహిస్సలాం ఎప్పుడైతే మసీహ్ మౌవూద్, సమాజపు ప్రవక్తగా దావా చేసినారో అప్పటి నుండి అనగా 125 సం॥ల నుండి ఇటువంటి వ్యతిరేక సంస్థలు అన్ని విధాలా కష్టపడినను పరాజయం, విఫలం తప్ప ఏమి సాధించి నారు ? రెండవ వైపు అహ్మదియ్య జమాఅత్ గత 125 సం॥ల నుండి 207 దేశములలో ఎంతో ప్రగతి చెందుచు ఇస్లాం శాంతియుత బోధన, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సజీవ ప్రవక్త, పవిత్ర ఖుర్‌ఆన్ సజీవ గ్రంథము, ఇస్లాం యొక్క దేవుడు సజీవుడను సాక్ష్యమును నిదర్శనముల ద్వారా ప్రపంచములో వ్యాపించుచున్నది. "అందరిని ప్రేమించు - ఎవ్వరిని ద్వేషించకు" అను సూత్రమును పాటించుచు యావత్ జగత్తులో మానవత్వముతో ప్రేమ, సామరస్యము, సత్‌ప్రవర్తనను ప్రోత్సహించుచున్నది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఎంతో గొప్పగా ఇట్లు చెప్పిరి.

یہ فتوحاتِ نمایاں یہ تواتر سے نشاں کیا یہ ممکن ہے بشر سے کیا یہ مکّاروں کا کار
స్పష్టమైన ఈ విజయములు, వరుస సంకేతములు మానవునితో సాధ్యమేనా ?
మోసకుని పనేనా ?

یہ اگر انساں کا ہوتا کاروبار اے ناقصاں ! ایسے کاذب کیلئے کافی تھا وہ پروردگار
ఓ అవివేకి! ఇది మానవ కార్యమైనచో, ఇటువంటి అసత్యునికి ఆ దేవుడే బుద్ధి
చెప్పియుండును.

کچھ نہ تھی حاجت تمہاری نے تمہاری مکر کی خود مجھے نابود کرتا وہ جہاں کا شہریار
మీరు కుట్రలు పన్నవలసిన అవసరము లేకుండెను. ప్రపంచ పాలకుడే నన్ను హతమార్చి యుండును. ఇదే విధముగా హుజూర్ అలైహిస్సలాం తమ జమాఅత్ విజయము, ప్రగతి గురించి ఇట్లనిరి.

"అల్లాహ్ తాలా పదే పదే నాకిట్లు వార్తనందించెను. అతడు నాకు ఎంతో గొప్పతనము ప్రసాదించును, నా ప్రేమను హృదయములలో నాటును, నా సంస్థ ప్రజలు విద్య, విజ్ఞానములో ఎంత నైపుణ్యము చెందుదురనగా తమ సత్య జ్యోతి, తమ నిదర్శనములు, తమ సంకేతములతో అందరిని అసమాధానపరచుదురు. ప్రతి జాతి ఈ చెలిమ నుండి నీరు త్రాగును. ఈ సంస్థ ఎంతో వేగముగా పెరుగును, వ్యాపించును. తుదకు భూమిని ఆవహించుకొనును. మధ్యలో అనేక ఆటంకములు ఏర్పడును. ఆపదలు వచ్చును. కాని అల్లాహ్ తఆలా అన్నిటిని మధ్యలో నుండి తొలగించును. తన వాగ్దానమును పూర్తి చేయును. అల్లాహ్ తఆలా నన్ను ఉద్దేశించి ఇట్లు తెలిపెను. రాజులు నీ వస్త్రముల నుండి శుభములు పొందు విధముగా నేను నీకు శుభము వెనుక శుభము ప్రసాదింతును. కనుక ఓ వినువారు వినుము! ఈ విషయములను గుర్తుంచుకొనుము! ఈ భవిష్యవాణీలను తమ పెట్టెలలో భద్రపరచుకొనుము! ఇది అల్లాహ్ తఆలా వాఖ్యము. ఒక రోజు పూర్తి అగును."

*(తజల్లియాతె ఇలాహియ్య : పుట 21-23)* ✡✡✡

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar, at Fazle-Umar Printing Press Qadian, Harchowal Road, Qadian
Distt: Gurdaspur-143516, Punjab, India. And published at office of the Weekly Badar Moh-Ahmadiyya, Harchowal Road P.o:Qadian Distt:Gsp-143516, Punjab.India.Editor: Syed Rasool Niyaz